

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యేక నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor

9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX

NANDINI MEMENTOS

Corporate Gifting & Printing Services

Specialists in Medals*Gift Items*Shalls



E.mail- nandinimementos2@gmail.com

Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 254 | ది. 15-12-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పార్టీ సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు

- 73 లక్షలకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు
- క్యాడర్, నాయకులకు సీఎం చంద్రబాబు అభినందనలు
- టాప్ - 5లో రాజంపేట, నెల్లూరు సిటీ, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు
- నూతన సభ్యత్వాలకు తోడు పెద్ద సంఖ్యలో యువత, మహిళల మెంబర్ షిప్
- క్యాడర్ వెల్ఫేర్ తో పాటు పొలిటికల్, ఎకనమిక్ ఎంపవర్మెంట్ కోసం ప్రణాళికలు :- టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు





**అమరావతి,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా.... నేటికి 73 లక్షలకు చేరింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది. సభ్యత్వ నమోదు అంశాలను ఆ విభాగ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. నేటికి దాదాపు 73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా..ఇందులో 85 వేల మంది తెలంగాణ రాష్ట్రం నుంచి పొందారు. ఇప్పటి వరకు జరిగిన నమోదులో 54 శాతం మంది కొత్త వారు సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదులో 1.18 లక్షలతో రాజంపేట మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు సిటీలో 1.06 లక్షలు, కుప్పంలో 1.04 లక్షలు, పాలకొల్లులో 1.02 లక్షలు, మంగళగిరిలో 90 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ కార్యక్రమంపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ కార్యక్రమంతో పార్టీ బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని సీఎం అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలని చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. స్కిల్ డవలెప్మెంట్, అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో అందించడం ద్వారా ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సిఎం అన్నారు. కేవలం వెల్ఫేర్ మాత్రమే కాకుండా కార్యకర్తల తలసరి ఆదాయం పెంపుకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిఎం తెలిపారు. కష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్దతిలో పదవులు ఇవ్వడంతో పాటు...ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందన్నారు. అనంతరం పార్టీకి చెందిన ఇతర విభాగాల పని తీరుపైనా చంద్రబాబు సమీక్షించారు.

**ముగ్గురు మంత్రులకు పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కార బాధ్యత..** గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నీరు చెట్టు, నరేగా బిల్లులను నిలిపివేసిందని, ఇప్పటికే కొంత మేర బిల్లులు ఇచ్చామని....మిగిలిన మొత్తం కూడా త్వరలో చెల్లిస్తామని సిఎం చెప్పారు. నాడు పనులు చేసి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నవారి సమస్యల పరిష్కారాన్ని ముగ్గురు మంత్రులకు అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఈ అంశంపై ఎప్పటికప్పుడు చర్చించి....ప్రభుత్వం నుంచి నిబంధల ప్రకారం బిల్లులు మంజూరు అయ్యేలా చూసే బాధ్యతను అప్పగించారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** విజయవాడ లోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహా ఏర్పాటు పనులను సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం పర్యవేక్షించారు. ఏపీ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత ప్రభుత్వాధికారులతో కలిసి మీడియా, గ్యాలరీ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను మంత్రి కొలుసు పార్థసారథి పర్యవేక్షించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా ప్రభుత్వం ప్రకటించిందని ఆదివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, సబ్ కలెక్టర్ కావూరి చైతన్య, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో 10 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు

- టోకెన్లు ఉన్నవారికే దర్శనం
- తిరుమల కొండపై జనవరి 10 నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు
- కీలక నిర్ణయాలు తీసుకున్న టీటీడీ బోర్డు
- వీఐపీ దర్శనాలు పది రోజుల పాటు రద్దు
- సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్న బీఆర్ నాయుడు



**తిరుమల,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బీఆర్ నాయుడు తిరుమల వ్యవహారాల్లో తనదైన ముద్రవేస్తున్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని ఆయన తొలి రోజు నుంచి చెబుతున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. జనవరి 10 నుంచి 19 వరకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్నట్టు బీఆర్ నాయుడు నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు. అయితే, ఈ సమయంలో అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే స్వామివారి దర్శనాలకు అనుమతి ఇస్తున్నట్టు స్పష్టం చేశారు. ఎంతో విశిష్టత కలిగిన వైకుంఠ ఏకాదశి పర్వదినం నేపథ్యంలో తిరుమల ఆలయంలో ప్రతి ఏడాది వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తుండడం తెలిసిందే. ఈ మేరకు టీటీడీ ఇప్పటి నుంచే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంది. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ అధికారులు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి (జనవరి 10) రోజున దర్శనాలకు అనుమతించబోమని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. జనవరి 10 నుంచి 19 వం-కు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, పసిబిడ్డలు, దివ్యాంగులు, వృద్ధులు, రక్షణ శాఖ, ఎన్నారై తదితర విశేష దర్శనాలను ఈ పది రోజుల పాటు రద్దు చేస్తున్నామని బీఆర్ నాయుడు వివరించారు. ఇక... దర్శన టోకెన్లు, స్పెషల్ దర్శన్ టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తామని... టోకెన్లు లేని భక్తులను తిరుమల కొండపైకి అనుమతిస్తాం కానీ, స్వామి వారి దర్శనానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. భక్తులకు కేటాయించిన టైమ్ స్లాట్ ప్రకారం, నిర్ణీత సమయానికి క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచించారు. గతంలో మాదిరిగా భారీ క్యూలైన్లు ఇక ఉండవని, ఈసారి సాధ్యమైనంత మేర గరిష్ఠ సంఖ్యలో భక్తులకు స్వామివారి దర్శనం కల్పించే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. గోవిందమాల ధరించిన భక్తులకు ఎటువంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని... దర్శన టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకే శ్రీవారి దర్శనం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# పదేళ్లలో చేయలేని పనులు.. ఏడాదిలోనే చేశాం: మంత్రి శ్రీధర్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పేద పిల్లలకు మెరుగైన విద్య అందించబోతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 2024, డిసెంబర్ 14 న మంత్రి శ్రీధర్ బాబు జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో పర్యటించారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు.. గత ప్రభుత్వం లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఒక్క ఎకరాకు సాగు నీరు ఇవ్వలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులు మేం ఏడాదిలోనే చేశామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్?కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో పారిశ్రామిక పార్క్?కు శంకుస్థాపన చేశామన్నారు. భూపాలపల్లిలో 4 లైన్స్ రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు మంత్రి శ్రీధర్ బాబు.

# ఆయిల్ పామ్ అభివృద్ధికి చర్యలు

- మండలాల కేటాయింపులు, ఆయిల్ ఫెడ్ పరిశ్రమ నిర్మాణం
- పండ్ల సాగు ఆధారంగా క్లస్టర్ల ఏర్పాటు
- సూక్ష్మ సేద్యం వృద్ధితో పాటు యంత్ర పరికరాలు అందించాలి
- వైసీపీ అసమర్ధత వలన రైతులకు యంత్ర పరికరాలు అందలేదు
- వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచి తద్వా రా రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శనివారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ కమీషనర్ ఢిల్లీరావు, ఉద్యాన శాఖ డైరక్టర్ శ్రీనివాసులు, సూక్ష్మ సేద్యం విభాగ ప్రత్యేక అధికారి వెంకటేశ్వరులుతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందించేందుకు, పరిశ్రమలకు మండలాల కేటాయింపులకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయిల్ ఫెడ్ పరిధిలో ఏలూరు జిల్లాలో నూతన ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణానికి డీ.పి.ఆర్ తక్షణమే రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో నూతన పరిశ్రమ నిర్మాణానికి వేగంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. గడిచిన తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్ల వ్యవధిలో వ్యవసాయ యంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.1226 కోట్లు ఖర్చు చేస్తే ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి అసమర్ధ ప్రభుత్వంలో రూ.367 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ యంత్రపరికరాలు గడిచిన ఐదేళ్ల కాలంలో వినియోగం లేకపోవడంతో ఇప్పుడు కేటాయింపులు రూ.157కోట్లకు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలియచేశారు. అసమర్ధ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందనడానికి ఇదే సాక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ యంత్రికరణకు చర్యలు వేగవంతం చేసి రైతులకు యంత్రపరికరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. యంత్ర పరికరాలకు కేటాయింపులు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్రంలో పండ్ల తోటల సాగు ఆధారంగా క్లస్టర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన ఉత్పత్తులను పండించే విధంగా, ఎగుమతులను వృద్ధి చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అందుకు తగిన కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించారు.

# డోకిపర్రు మహా క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసిన సీఎం చంద్రబాబు..

- గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు
- హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన.. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..కూటమి నేతలు











**గుడివాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** నియోజకవర్గ పరిధిలోని గుడ్లవల్లేరు మం॥ డోకిపర్రు గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం పర్యటించారు. గ్రామంలోని హెలిపాడ్ వద్ద గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎంకు నాయకులు పుష్పగుచ్చాలు అందజేశారు. తరువాత డోకిపర్రులోని శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి చేరుకున్న సీఎం చంద్రబాబు.. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా దేవస్థాన ప్రాంగణంలో ప్రదక్షిణలు నిర్వహించిన సీఎం చంద్రబాబు... స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబుకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేయగా.. దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు శేష వస్త్రాలతో ఆలయ సాంప్రదాయం ప్రకారం సీఎం చంద్రబాబును సత్కరించి స్వామివారి ఫోటోను, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. డోకిపర్రు మహాక్షేత్రం అద్భుతమని దర్శన అనంతరం సీఎం చంద్రబాబు అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ఇలాంటి క్షేత్రాలు మరిన్ని ఏర్పాటు కావాలనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డోకిపర్రు మహాక్షేత్రం విశిష్టతను కృష్ణారెడ్డి,వేద పండితులు... సీఎం చంద్రబాబుకు వివరించారు. చివరగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మరియు స్థానిక టిడిపి నాయకులతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు. తిరుగు ప్రయాణంలో సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే రాముతో ప్రత్యేకంగా మాట్లాడారు. పర్యటన ముగిసిన అనంతరం హెలికాప్టర్లో సీఎం చంద్రబాబు గన్నవరం పయనమయ్యారు. హెలికాప్టర్ ఎక్కే ముందు నియోజకవర్గ నాయకులను ఎమ్మెల్యే రాము సీఎం చంద్రబాబు పరిచయం చేశారు. సీఎం చంద్రబాబు పర్యటనలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మంత్రి పిన్నమనేని



వెంకటేశ్వరరావు, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, వీరమాచనేని శివప్రసాద్, పురిటిపాటి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ జ్యోతి, వీరమాచనేని రత్నాకరరావు, చేకూరు జగన్మోహన్రావు, జనసేన నాయకులు తోట చిన్నారి, పలువురు కూటమి నాయకులు, అధికార ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత పాటిస్తూ లక్ష్యాలు సాధించాలి

- రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా సాధించాలి
- అన్ని ఏరియాల జీఎం.లకు సీ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం



**హైదరాబాద్,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మార్చి 31 వరకు ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యత తగ్గినట్లయితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏరియాలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అదే మోతాదులో బొగ్గు రవాణా నిర్వహించాలన్నారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా, ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని సూచించారు. విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా తగినంత బొగ్గును అందజేసే బాధ్యత మనపై ఉందని ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు సంస్థ డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ రావు, శ్రీ జి.వెంకటేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ శ్రీ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ శ్రీ రవిప్రసాద్, మరియు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో నూతన డైట్ మెను ప్రారంభం



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 14 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన డైట్ మెను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ కె.రామకృష్ణారావు ఐఏఎస్,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు నేడు అత్యున్నత ఫలితాలు సాధిస్తూ ప్రభుత్వ విద్యా రంగంలో ఆదర్శంగా అనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలో ఏ విధంగా అయితే విద్యార్థులపై పర్యవేక్షణ కొనసాగుతుందో ఇకపై గురుకుల విద్యార్థుల ఆరోగ్యం,నుంచి వారి ప్రవర్తన, చదువు తదితర విషయాలపై ప్రోగ్రెస్ సిద్ధం చేయాలి అన్ని తెలిపారు. అనంతరం బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లితండ్రులు, సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది

-ఎం.డి.టెంట్ హౌస్ శుభారంభం లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 14 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎండి టెంట్ హౌస్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్ హౌస్ ఓనర్ అబ్దుల్ నబీ జన్మదినం సందర్భంగా మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని,యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురం విష్ణువర్ధన్ రెడ్డి,చాంద్ పాషా,శ్రీరామ్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య,వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్త,గౌరవ సలహాదారులు నర్సింహా చార్యులు,టెంపుల్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,రంజిత్ సాగర్,రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజారోగ్యం కాపాడుతాం!!

- స్టేడియంలో ఇబ్బందికర చెట్ల తొలగింపు
- 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజా పాలనలో ప్రజారోగ్యం కాపాడుతాం అని తెలిపారు రామగుండం నగర పాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్. ఈ మేరకు శనివారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని ఇబ్బందికర చెట్లను తొలగించాలని సింగరేణి సిబ్బందికి గతంలో పలుమార్లు విన్నవించిన నేపథ్యంలో నేడు ఆ చెట్లను సింగరేణి సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... శ్వాస సంబంధిత వ్యాధులకు ప్రమాదకరమని తెలిసిన విషపూరిత చెట్లను తొలగించాలనే డిమాండ్ నేడు పరిష్కారం అవడం సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రజాభీష్టం మేరకు సమస్యలు పరిష్కరించడమే తమ అధ్యయమని తెలిపారు.

# మానవత్వపు "పెరిక" ఆపన్న హస్తాలు!!

- పెరిక కుల సంక్షేమ సేవా సమితి సమాజానికి ఆదర్శం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
- ఒకరికొకరు తోడుగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలి
- కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** మానవత్వపు పెరిక ఆపన్న హస్తాలు చేసే సమాజ సేవలు మరువలేనివి అని అన్నారు పెరికకుల రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం కుక్కల గూడూరు ప్రాంతం పెరిక కులానికి చెందిన నల్లపు అవినాష్, బడుగు సాగర్, కుదిరే సాగర్ ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మరణించారని, ఆ కుటుంబాలకు భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో పెరిక కుల సంక్షేమ సేవ సమితి ఆధ్వర్యంలో అవినాష్ కుటుంబానికి 25 వేల రూపాయలు, బడుగు సాగర్ కుటుంబానికి 18 వేల రూపాయలు, కే సాగర్ కుటుంబానికి 18వేల రూపాయలు అందజేశారు సంధ్యా రాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పెరిక కుల సంక్షేమ సేవా సమితి సమాజానికి ఆదర్శం అని తెలిపారు. ఒకరికొకరు తోడుగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం సమాజ బాధ్యత అని అన్నారు. కుక్కల గూడూరు వాస్తవ్యులు ఎన్నారై పోతరాజుల రాధా కిషన్ 10వేల రూపాయలు అందించడం ప్రశంసనీయమని కొనియాడారు. సహాయ సేవా కార్యక్రమాలలో ఆమె వెంట సత్తయ్య, విటల్, బి. తిరుపతి, రామయ్య, సుధాకర్, జలంధర్, మల్లయ్య, హరీష్, అంజి, శంకరయ్య, తిరుపతి, మల్లేష్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ డిసెంబర్ 14 (వార్తా ప్రభ)** పట్టణంలోని, పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఏర్పాటుచేసిన నూతన గాంధీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శనివారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ సేవలను 10 లక్షలకు పెంచినట్టు తెలిపారు, తొర్రూర్ పరిసరాల ప్రాంతాల ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలో కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలో వైద్యుల పాత్ర చాలా గొప్పదన్నారు, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండీ మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎం , హెచ్ ఓ గుండాల మురళీధర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, హాస్పిటల్ నిర్వాహకులు పంతం సురేందర్, దుర్గం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు

**గజ్వేల్ డిసెంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీ దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువైన శ్రీ దత్తాత్రేయ స్వామికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా పురోహితులు నంద బాల శర్మ, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గురుస్వామి, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ శ్రీ దత్తాత్రేయ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని దత్తాత్రేయ స్వామిని వేడుకోవడం జరిగిందని, బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపం శ్రీ దత్తాత్రేయ స్వామి అని దత్తాత్రేయ స్వామిని పూజిస్తే సకల పాపాలు తొలగిపోయి కోరిన కోరికలు నెరవేరుతాయని, గానుగాపూర్ లో వెలసిన దత్తాత్రేయ స్వామి మాదిరిగా గజ్వేల్ లో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి కొలువై ఉన్నారని, భక్తులు స్వామివారిని దర్శించుకుని వారి కరుణాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు

హైదరాబాద్

# ఎమ్మెల్యే కుంభం కి కృతజ్ఞతలు



**వలిగొండ: డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** గత కొద్ది రోజుల క్రితం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ పట్టణంలో కేంద్రంలోని 8 వ వార్డు రాంనగర్ కాలనీలో పర్యటనలో భాగంగా స్థానికులు నీటి సమస్య ఉంది అని 30 సంవత్సరాల క్రితం వేసిన నీటి పైపులు ఉన్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో,పైపు లోపల ఫ్లోరిన్ రావడంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఎమ్మెల్యే కి చెప్పడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి అధికారులకి చెప్పి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం నీటి పైపుల పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా 8వ వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే కుంభం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు లక్ష్మీనరసింహ బత్తిని సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య,ఎఇ మహేష్,తమ్మల కృష్ణ,మైసోళ్ళ సత్యనారా యణ,వేణు,శ్రీకాంత్,ఎండీ ఆజామ్,మహేష్,గణేష్,సా,మహేష్,స్వామి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులసోమవారంలో ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి



**వలిగొండ: డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగాచేగూరి మల్లేషన్న యువసేన టీం,మరియుచేగూరి వంశీ రాజ్ ఆధ్వర్యంలో శనివారం టేకులసోమారం గ్రామంలో జిట్టా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా వికలాంగులకు పండ్ల,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిట్ట చేసిన భువనగిరి ప్రాంతానికి ఎనలేని సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేగూరి ఎల్ల స్వామి,రేఖల సుదీర్,శంకర్,అజయ్,చెన్నయ్య,వెంకటేష్,నరగొని రాజు,శ్రీకాంత్,బాలక్రిష్ణ,గణేష్, ఉదయ్,బన్నీ,భాను,ప్రశాంత్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు, ఆర్చ్ ను ప్రారంభించిన కే.యం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వీరస్వామి నగర్ లో సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన కాలనీ ఆర్చి (కమాన్ ), కమ్యూనిటీ హాల్, కుత్బుల్లాపూర్ సర్కిల్ 25, జిహెచ్ఎంసి వారిచే వేయించిన సిసి రోడ్డు ను శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ప్రారంభించారు. అనంతరం కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కూన వీరస్వామి గౌడ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... వీరాస్వామి నగర్ ను అన్ని విధాల అభివృద్ధి పరిచామన్నారు, పదవి ఉన్నా,లేకున్నా వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం వారికి అందుబాటులో ఉంటూ, తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు, త్వరలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి నగర్ కమ్యూనిటీ హాల్ స్థలదాత కూన రామ్ చందర్ గౌడ్, అన్నదాన దాతలు కూన రాజ్ కుమార్ గౌడ్,కూన రవికుమార్ గౌడ్. వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,కోశాధికారి రామన్న, సంయుక్త కార్యదర్శి వెంకటరమణ, సలహాదారులు కృష్ణమాచార్యులు, సత్యనారాయణ, దినేష్, శ్యాంప్రసాద్. కూన శ్రీరాములు గౌడ్, కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ కూన వీరస్వామి గౌడ్ కుటుంబ సభ్యులు, సీనియర్ సిటిజెన్స్, వీరస్వామి నగర్ బస్తి వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలి - దరువు అంజన్న

- నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు పోరాడుతా : దరువు అంజన్న
- పదేళ్ల కెసిఆర్ పరిపాలనలో కళాకారులకు అన్యాయం జరిగింది.
- కళాకారుల బతుకులతో రసమయి చెలగాటమాడాడు:నేర్నాల కిషోర్.
- రేవంతన్న ప్రభుత్వం మాకు చేయూతని ఇస్తుందన్న ఆశాభావం మాలో ఉంది - అనుమోజ్ వెంకన్న.







**హైదరాబాద్ డిసెంబర్ 14 (వార్తాప్రభ)** : ప్రజల కొరకు పాటుపడే కళాకారులం పగలు రాత్రి వెన్నెలిచ్చే సూర్యచంద్రులం అంటూ పాటల పల్లకిలో 32 గంటల దగాపడ్డ కళాకారుల డప్పుల మోత అనే స్లోగన్ తో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొనసాగిన ఈ సభ కళాకారుల ఆటపాటలతో దద్దరిల్లింది, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ సభ కళాకారుల కన్నీళ్లను పంచుకుంది. రాష్ట్రం నలుమూలల 33 జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులు తమ గోడును ఆటపాటల ద్వారా వెల్లడిసుకున్నారు,

**20 ఏళ్ల తెలంగాణ కళాకారుల ఉద్యమం మట్టిలో పోసిన పన్నీర్ అయింది** ఈ సందర్భంగా కవి, గాయకులు,ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఏ కళాకారుని తట్టిన దుఃఖం తన్నుకొని వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, గత 20 ఏళ్లుగా ఎన్నో ఎతలకు ఓర్చి తిన్నా తినకున్నా పోరాటాన్ని ముందుండి నడిపించిన కళాకారులు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో న్యాయం జరగక కష్టాల పాలయ్యారని, తెలంగాణ వస్తే తమ బతుకుల్లో వెలుగులు వస్తాయని పరితపించిన కళాకారుల ఆశలు అడియాశలు అయ్యాయని, 2015లో నేర్నాల కిషోర్,దరువు అంజన్న, బీసీ రామలింగం, విష్ణు కిషోర్, వడ్డేపల్లి శ్రీనివాస్, బోనాల ప్రకాష్, జంగు ప్రహ్లాద్ వంటి కళాకారుల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం అరెస్టు చేసి తమపై కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి తమకు మద్దతు నుంచి భరోసా ఇచ్చి కాపాడారని, కాబట్టి ఆయనకు కళాకారుల బాధలు తెలుసు కాబట్టి ఇప్పుడు వారికి ఉద్యోగాలు కల్పించి వారి బతుకుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**తెలంగాణ సాంస్కృతి సారధిని తప్పుదారి పట్టించారు** తెలంగాణ సంస్కృతిక సారథిలో తమ ఇష్టం వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని,నిరుద్యోగ కళాకారుల తిరుగుబాటుతో నోటిఫికేషన్ వేసి తిరిగి ఆ పాత కళాకారులకె ఉద్యోగాలు కట్టబెట్టారని దుయ్యబట్టరు. సారధిలో కొంతమంది కళాకారులు ఉద్యోగం చేయకుండానే జీతాన్ని తీసుకుంటున్నారని ప్రశ్నించారు, కొంతమంది సారధి కళాకారులు బయట ప్రోగ్రామ్స్ చేస్తూ, డి పి ఆర్ ఓ ప్రోగ్రాం చేస్తూ, ప్రజా కళాకారుల పొట్టగొడుతున్నారని, అటువంటి ఆర్టిస్టుల పేర్లను తమ దృష్టికి తీసుకురావాలని వారిపై కఠినమైన చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నము చేస్తామని అన్నారు, సారధిలో ఉన్న 200 మంది డబ్బింగ్ అండ్ ఫేక్ ఆర్టిస్టులను వెంటనే తొలగించి ప్రజాక్షేత్రంలో ఉన్నటువంటి నిజమైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**కళాకారులందరూ ఏకదాటిపై నడవాలి** కళాకారులు అందరు కలిసి ఏకదాటిపై నడిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఉద్యమాన్ని ముందుకు నడపాలని ఆయన హితువు పలికారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా తన భుజంపై ఉద్యమాన్ని మోస్తున్న అనుమోజు వెంకన్నను అభినందించారు, మునుగోడు ఉప ఎన్నికలప్పుడు టిఆర్ఎస్ వాళ్ళు 20 లక్షలు ఇస్తామని ఆశ చూపిన దాన్ని వెంకన్న తిప్పి కొట్టారని గుర్తు చేశారు.

**నిరుద్యోగుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం** త్వరలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ కార్యచరణ చేపట్టి రాష్ట్రంలో పర్యటిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని ప్రసంగించారు.

# ఎడిటోరియల్

## జమిలి ఎన్నికల బిల్లు లోక్‌సభకు.. ఏం జరగబోతోంది..?

లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల బిల్లును తీసుకొస్తోంది. ఎప్పటి నుంచో జమిలి ఎన్నికలపై ప్రచారం జరుగుతున్నా.. ఇప్పుడు మరో ముందడుగు పడింది. జమిలి ఎన్నికల బిల్లుపై ఇప్పటివరకు నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. ఇప్పటికే రెండు బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాజాగా.. లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశ పెట్టనున్నట్లు ప్రకటించారు.రెండు బిల్లులకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్.. స్థానిక సంస్థల ఎన్నికలపై తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సుల మేరకు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటు వంద రోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే.. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానం జరగాల్సి ఉంది. దీనికి 50 శాతం రాష్ట్రాలు సైతం అంగీకారం తెలపాల్సి ఉంది. దాంతో ఆ బిల్లును పక్కనపెట్టినట్లు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల సైతం ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50 శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అయితే.. ఈ జమిలి ఎన్నికలకు ఇప్పటికే 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. మరో 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నారు. జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందని, జాతీయ అంశాలదే పైచేయి అవుతుందని ఆ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి.ఈ నేపథ్యంలోనే సోమవారం జమిలి బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టబోతున్నారు. ఈ మేరకు రాజ్యాంగ సవరణలు చేయడానికి సైతం మోడీ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాజ్యాంగం 83వ ఆర్టికల్ రాజ్యసభ పూర్తిగా రద్దు కాకుండా చూస్తుంది. 85వ అధికరణ పార్లమెంటును సమావేశ పర్చడం, సమావేశాలను ముగించడానికి సంబంధించిన ఆర్టికల్. ఏడాదిలో రెండు సార్లు అయినా పార్లమెంటును సమావేశపరచాలన్నది ఈ అధికరణ చెబుతున్నది. ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్రానికి ప్రతిసారి రూ.4వేల కోట్ల వరకు ఖర్చవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికల ఖర్చు వేరుగా ఉంది. జమిలి ఎన్నికల ద్వారా ఖర్చులు కూడా తగ్గుతాయని కేంద్రం ఆలోచన చేసింది. ఎవరు వ్యతిరేకించినా.. ఎవరు అడ్డుకున్నా ప్రధాని మోడి మాత్రం జమిలి ఎన్నికలపై ముందుకు వెళ్తూనే ఉన్నారు. ఇక.. సోమవారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఈ బిల్లలును లోక్‌సభలో ప్రవేశపెడుతారు. ఇప్పటివరకు రాజ్యాంగ సవరణ బిల్లు 129, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాలు సవరణ బిల్లు 2024ను లోక్‌సభ ముందు పెట్టింది.

## నీటి సంఘం ఎన్నికల్లో టిడిపి కూటమి హవా

- అన్ని గ్రామాల్లో టిడిపి అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక
- ఎన్నికలు సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారి

ఇబ్రహీంపట్నం తాసిల్దార్ మరియు ఎండిఓ



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు.మూడు చెరువులు, ఒక ఎన్‌ఎస్పి కాల్వ కు సంబంధించిన నీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ మరియు కూటమి సభ్యుల హవా కొనసాగింది. ఎన్నికలు జరిగిన అన్ని గ్రామాలలో కూటమి బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విజయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో మండల అధ్యక్షుడు రామినేని రాజా కీలక పాత్ర పోషించారు. అన్నిచోట్ల బలమైన అభ్యర్థులను ఎంపిక చేసి పోటీ లేకుండా ఏకగ్రీవ ఎన్నికలు జరిగే విధంగా చక్రం తిప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకొని సజావుగా ఎన్నికలు జరిపారు ఎన్నికల అధికారులు ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వెంకటేశ్వర్లు మరియు ఎండిఓ సునీత శర్మ.ఈలప్రోలు గోవిందప్ప చెరువు నీటి సంఘానికి అధ్యక్షుడిగా కడియాల భాస్కరరావు, ఉపాధ్యక్షులుగా కడియాల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. మూలపాడు ఎర్ర చెరువు నీటి సంఘానికి అధ్యక్షుడు గా కోమటి తిరుపతిరావుఉపాధ్యక్షుడు గా దర్శి బిక్షమయ్య ఎన్నికయ్యారు . కేతనకొండ పెద్ద చెరువు నీటి సంఘానికి అధ్యక్షుడు గా సయ్యద్ ముక్తార్ మియాఉపాధ్యక్షులు కొమ్మూరూ వెంకటస్వామి ఎన్నికయ్యారు.టి.సి.లు త్రిలోచనపురం 12 ఏ. కు అధ్యక్షుడు గా తిరుమల రావు, ఉపాధ్యక్షుడిగా ఏ. సూరిబాబులు ఎన్నికయ్యారు. గెలుపొందిన సభ్యులు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మకు వందనము




అమ్మలోని సహనము
నింగిలా విశాలము
పరికింపగ పదిలము
అందరికాదర్శము
అమ్మలోన ఉన్నది
ఎనలేని మమకారము
ఆకాశం చిన్నది
అసమానము త్యాగము
అమ్మ ప్రేమకు లేదు
ఏదీ! కొలమానము
ఏ భయం దరి చేరదు
బలమైన ప్రకారము
ఓర్పుకు మరో పేరు
భూదేవి రీతిలో
ఇంటి క్షేమము కోరు

ఎప్పుడూ మనసులో
ఆమె ఉన్న సదనము
అగును నందన వనము
మనసారా! వందనము
మాతృమూర్తికి అనిశము

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580.

## శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావును ఆహ్వానించిన ఎస్టీయు ఉపాధ్యాయ బృందం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 14: (వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావును ఏ కొండూరు మండల ఎస్. టి. యు. ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిసి ఆయనతో ఉపాధ్యాయుల సమస్యలపై చర్చలు జరిపారు. ఎమ్ పి పి ఎస్ కొండూరు మెయిన్స్ లో ఎస్ జి టి టీచర్ గా పనిచేస్తూ ఈనెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయురాలు గొల్లమూడి అనురాధ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఏ కొండూరు మండల ఎస్ టి యు అధ్యక్షులు జార్జ్ వాషింగ్టన్, ఎస్ టి యు జిల్లా నాయకురాలు విశ్వభారతి, ఎన్టీఆర్ జిల్లా ఎస్టియు జనరల్ సెక్రెటరీ రామ్ నాయక్, విజయవాడ సబ్ డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ అప్పికట్ల జవహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికిపూడి ని వారు ఘనంగా సత్కరించారు.

## నేడు జరిగే అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ కార్యక్రమం ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం డిసెంబర్ 15 (నేడు) తుమ్మలపల్లి క్షత్రియ కళాక్షేత్రంలో జరిగే అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యక్రమం ఏర్పాట్ల లో ఎటువంటి లోపం ఉండకూడదని, విజయవాడ నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేయాల్సిన వసతుల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే వచ్చిన ప్రతి ఒక్కరికి త్రాగునీటి సరఫరా లో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, నిరంతరం పారిశుధ్య నిర్వహణ పక్కగా నిర్వహిస్తూ కార్యక్రమం జరిగే ముందు జరిగేటప్పుడు జరిగిన తర్వాత కూడా చర్యలు తీసుకోవాలని అందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ చూసుకోవాలని కమిషనర్ అన్నారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జీవిజీఎస్వి ప్రసాద్, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు సత్య కుమారి, సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు , మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ కాలనీ నుండి" కీర్తి భవాని సారధ్యంలో కన్నుల పండుగగా దుర్గమ్మకు ఆనంద జ్యోతిలు మహొత్సవం.

- భక్తి శ్రద్ధలతో ఆనంద జ్యోతుల వేడుకల్లో పాల్గొన్న వారిని అమ్మవారి ఎల్లవేళలా కాపాడుతుంది
- దేవి ఉపాసకురాలు కీర్తి భవాని





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో 199వ బ్లాక్ దగ్గర ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నుండి గణాచారిణి కీర్తి భవాని ఆధ్వర్యంలో భవానిలు అయ్యప్పలతో ఆనంద జ్యోతి మహొత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. వైయస్సార్ కాలనీ నుండి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి దుర్గమ్మ దేవస్థానం విజయవాడ ఇంద్రకీలాద్రి పైకి భక్తి శ్రద్ధలతో జై భవాని జై జై భవాని అంటూ నామ స్వరణ దారెంట మార్మోగుతూ జ్యోతులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కీర్తి భవాని మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో జ్యోతులు మహొత్సవాలు కార్యక్రమంలోవిచ్చేసినటువంటి అయ్యప్పలకు భవానిలకు శివ స్వాములకు మరియు స్థానిక భక్తులకు అమ్మ అనుగ్రహం ఉండాలని అలాగే వైయస్సార్ కాలనీ ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆమె ప్రత్యేక పూజలు చేపట్టడం జరిగింది.. ఈ కార్యక్రమానికి. శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి పాత శివాలయం దేవస్థానం ధర్మకర్త నాగోతి విజయం నిర్మల ఎన్ ఎస్ ఆర్. దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త నమ్మి సాయి, లక్ష్మి, శేషు,స్థానిక గురుభవానిలు స్థానిక ప్రజలు

## పాత శివాలయం దేవస్థానంలో 12,108 కేజీల బియ్యంతో తంధులాభిషేకం

శ్రీ శ్రీ శ్రీ కాశి అన్నపూర్ణ అమ్మవారికి విశిష్ట అభిషేకం





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ బ్రాహ్మణ వీధిలో ఉన్న ఎంతో పురాతణ ఆలయాల్లో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి (పాత శివాలయం) దేవస్థానం లో 14 .15 .16. తేదీలలో ద్వారావతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి 12 108 కిలోల బియ్యంలో తంధులాభిషేకం,విశిష్ట అభిషేకం వేలాది మంది భక్తుల సమక్షంలో భక్తులు, దాతల చేతుల మీదుగా అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండర్ సంతోష్ మాట్లాడుతూ ద్వారావతిఫౌండేషన్ ద్వారా గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. గతంలో కరోనా సమయంలో సుమారు మూడు లక్షల మందికి భోజనాలు ఏర్పాట్లు చేపట్టమని , మొన్న వచ్చిన వరదల విపత్తుల్లో లక్ష యాభై వేలకు మంది పైగా భోజనాలు ఏర్పాట్లు, ఇతర సహాయ సహకారాలు అందించామన్నారు. ద్వారావతి సంస్థ ద్వారా మా ద్వారావతి సభ్యుల సహకారంతో మాకు అన్ని విధాల సహకరిస్తున్న దాతల కృషితో ఇటువంటి మంచి సేవా కార్యక్రమం నిత్యం చేపట్టడం జరుగుతుందన్నారు. కాశి అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి. ఇటువంటి ఈ కార్యక్రమం.. గతంలో వేరొక దేవాలయంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.. అలాగే ఈసారి ఎంతో చరిత్ర ఉన్నటువంటి ఈ పాత శివాలయం దేవస్థానంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి దేవి కి ఇటువంటి అద్భుతమైన కార్యక్రమం చేపట్టడం మా ద్వారావతి ఫౌండేషన్ సభ్యులందరికీ ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే ఇక్కడ ఈ దేవస్థానంలో కార్యక్రమానికి సహకరించినటువంటి ఈవో" చైర్మన్, పాలకమండలి సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమాల తనకు సహకరించిన దాతలు మా ద్వారావతి ఫౌండేషన్ సభ్యులందరికీ భక్తులకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఫుట్ బాల్ యూనివర్శిటీ ఛాంపియన్ కెబిఎన్



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 14:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 10, 11 తేదీల్లో విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర కళాశాలల పురుషుల ఫుట్ బాల్ పోటీల్లో అద్భుతమైన ఆటతీరుతో అత్యధిక గోల్స్ చేసిన తమ కళాశాల జట్టు యూనివర్శిటీ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకుందని కెబిఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. ఈ విజయం సాధించడం ద్వారా తమ కళాశాల టీం సభ్యులు బి. ప్రేమ్ తేజ, ఎం. లీలా మనోహర్, పి. జాషువా, కె.దీపక్ చందు, బి.దుర్గాప్రసాద్ త్వరలో క్యాలికేట్ యూనివర్సిటీ కేరళలోజరగబోయే దక్షిణ భారత అంతర్విశ్వవిద్యాలయాల పురుషుల ఫుట్బాల్ పోటీలకు అర్హత సాధించారని చెప్పారు. విద్యార్థులను అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరరావు ను ఎస్.కె.పి.వి.వి హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు అభినందించారు.

## నేడే ఐక్య క్రిస్మస్ వేడుకలు

ఇది మన ఊరు మన పండుగ



**మచిలీపట్నం డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం,పెడన అసెంబ్లీ నియోజకవర్గాల ఐక్య క్రిస్మస్ వేడుకలు మచిలీపట్నం లో ఆదివారం అత్యంత ఘనంగా జరగనున్నాయి.జిల్లా కోర్టు సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ కోనేరు సెంటర్ వరకు వేలాది మందితో సాగుతుంది.ఈ ర్యాలీలో కండిల్ సర్వీసు, కేక్ కట్టింగ్, పలు విచిత్ర వేషాలు,క్రీస్తు జీవిత ఘట్టలు తదితర వాటిని ప్రదర్శిస్తారు.ఏఐసీసీ ఉమ్మడి కృష్ణా జిల్లాల అధ్యక్షులు, బెరక మినిస్టర్ స్థాపకులు బ్ర" కిరణ్ పాల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం పెడన నియోజకవర్గాల సేవకులు, క్రైస్తవులు,విశ్వాసులు ఈ వేడుకలలో పాల్గొనాలని కోరారు.ఈ వేడుకలకు అంతర్జాతీయ ప్రసంగికులు జాన్ వెస్లి హాజరవుతారని ఆయన తెలిపారు.కాగా ఈ వేడుకలను పురస్కరించుకుని కోనేరు సెంటర్ నగరం లోని పలు చర్చిలనును విద్యుత్ దీపాలతో అత్యంత సుందరం గా అలకరించారు.

## నోడల్ ఆఫీసర్లు నిత్యం అన్నా క్యాంటీన్ల నిర్వహణ చూసుకోవాలి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు



**విజయవాడ వశ్చిమ డిసెంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 ప్రాంతంలో ఉన్న అన్న క్యాంటీన్లలో, త్రాగునీటి సరఫరా వాడుక నీరు, కిచెన్ లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, భోజనంలో నాణ్యత, ప్రతిరోజు ఇస్తున్న టోకెన్ల వివరాలు నోడల్ ఆఫీసర్లు నిత్యం పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమతులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు.

## కేతనకొండ గ్రామ నీటి సంఘం అధ్యక్షుడిగా ముక్తార్ మియా

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని కేతనకొండ గ్రామ నీటి సంఘం అధ్యక్షుడిగా సయ్యద్ ముక్తార్ మియా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగన ఎన్నికలో తెలుగుదేశం పార్టీ మరియు మిత్ర పక్షాలు బలపరచిన ముక్తార్ మియా ఎలాంటి ప్రత్యర్థులు లేకపోవడం



ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికనట్లు అధికారుల ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా కొమ్మూరు వెంకటస్వామి ని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లేపాక్షిరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో నీటి సంఘం కు మైనార్టీ కి చెందిన ముక్తార్ మియాను ఎన్నుకున్నట్లు, ఎన్నికైన సభ్యులను గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.తమ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు, సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్యకు, మండల అధ్యక్షులు రామినేని రాజాకు కృతజ్ఞతలు తెలుపుతూ.. రైతులకు వ్యవసాయ రంగా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎన్నికైన సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపి, నాయకులు చలపతి,వలి, వెంకట్రావు,సంజీవ రావు, పత్రి హరి,లక్ష్మణ,ఖాజా పఠాన్,వెంకటేశ్వరరావు, ఉమ్మర్ష, పుల్లారావు,షరీఫ్, సమీల్లా, పాప, జనసేన పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాలో 1535 మంది ఎంపిక

❐ ఇచ్చిన హామీ దిశగా అడుగులు... వందలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన ❐ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యువతకు ఉద్యోగాలు ❐ వైసీపీ హయాంలో యువత గంజాయికి బానిస ❐ సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో పరుగులెడుతున్న పారిశ్రామికాభివృద్ధి ❐ జాబ్ మేళా కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్









**గన్నవరం :డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరుద్యోగులు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఎనికెపాడులో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఉద్యోగాల హామీ ఇచ్చారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహించినట్లు చెప్పారు. ఉద్యోగ మేళాకు యువత నుండి విశేష స్పందన కనిపించిందని తెలిపారు. ఉద్యోగ మేళాలో మొత్తం 3125 మంది హాజరుకాగా.. 1535 మందికి వివిధ కంపెనీల్లో ఎంపిక అయ్యారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో కంపెనీలు వెనక్కి తిరిగి వెళ్ళిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు కూడా నిరుద్యోగులుగా మారిపోయారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో యువత గంజాయి బారిన పడ్డారన్నారు. జగన్ తన పాలనలో రాజకీయ నిరుద్యోగులకు మాత్రమే ఉపాధి కల్పించారని విమర్శించారు. "నేను కేడీసీసి బ్యాంకును అభివృద్ధి చేస్తే అప్పటి ముఖ్యమంత్రి జగన్ నన్ను ఎందుకు చైర్మన్ బాధ్యతల నుంచి తప్పించారు" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, కార్పొరేట్ కంపెనీల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. చంద్రబాబు సర్కార్ ఏర్పడిన తరువాత మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్‌కు పునర్జీవం పోశారన్నారు. నాడు జగన్ ప్రభుత్వం పేరు చెబితేనే పరిశ్రమలు పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మెగా జాబ్ మేళాలో 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ కల్పనకు అవకాశాలు కల్పించారని తెలిపారు. సింగ్‌నగర్‌లో వరదలు వస్తే ఏ వైసీపీ నాయకులైన వచ్చారా అని డిగారు. "చంద్రబాబు మా మీద పోటీ చేసి గెలువు అని సవాల్ విసిరిన నాయకులు ఇప్పుడు ఏమయ్యారు" అంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో తిరిగి వెళ్ళిన కంపెనీలు వెనక్కి రావడానికి సీఎం చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. చిన్న చిన్న పనులు కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. 60 సంవత్సరాల వయసులో పార్టీ పెట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేదవాడికి పట్టేడు అన్నం పెట్టాలని 2 రూపాయలకు కిలో బియ్యం పథకం తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆ పథకానికి కూడా గత ప్రభుత్వం తూట్లు పొడిచిందని విమర్శించారు. ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొన్న 53 కంపెనీలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన వారికీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.

## అగ్ని బాధితుడికి ఇండియన్ రెడ్ క్రాస్ చేయూత



**కోడూరు,డిసెంబర్14( వార్తా ప్రభ) :**అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయుడుగా నిలిచిన ఆకురాతి సాంబయ్యకు కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ శాఖ సభ్యులు చేయూత అందించారు. శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఉన్నపూరి గుడిసెను కోల్పోయి కట్టుబట్టలతో నిలిచిన సాంబయ్య కు శనివారం మచిలీపట్నం రెడ్ క్రాస్ సొసైటీ వారు అందించిన గృహ ఉపకరణ వస్తువులు, కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, శాఖ సభ్యులు, కొండవీటి సురేష్, రేపల్లె యోగ ప్రకాష్, మోపిదేవి జ్యోతి స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నీటి సంఘాల ఎలక్షన్స్.

### జనసేనపార్టి మొదటి విజయం....



**పెనుగంచిప్రోలు – డిశంబర్ 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని నీటి సంఘాల ఎలక్షన్లు జరగగా ఎన్ఎస్పి .2 కి మొట్ట మొదటి సారిగా జనసేన నాయకుడు యనమందల నరసింహారావు (వై ఎన్ ఆర్ మాస్టర్) ని చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో తొలి విజయం సాధించటం జరిగింది. ఈ సందర్భంగా జనసేనపార్టి అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నికి,ఎన్టీఆర్ జిల్లా జనసేనపార్టి అధ్యక్షులు సామినేని ఉదయభాను కీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు తూనికిపాటి శివ,జనసేనపార్టి నాయకులు దొడ్ల.వినయ్ మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి జనసేన సైనికులు అభినందనలు తెలియజేశారు.




జయంతి ఎన్.ఎస్.పి. నీటి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రావుల విజయభాస్కర్ రెడ్డి,జయంతి ఊర చెరువు నీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ జాన్ సాహెబ్,చెరువు మాధవరం సప్లై ఛానల్ నీటి సంఘం అధ్యక్షులు ఎన్నికైన షేక్ బుడే సాహెబ్ లు. – **(వీరులపాడు, వార్తా ప్రభ)**

## ఏఐసీసీ,మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపులు

**పిఠాపురం డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఏఐసీసీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు ఏఐసీసీ ప్రెసిడెంట్ రిక్కీగూటం, (డాక్టర్ సుధానంద గైనికాలజిస్టు మహాత్మా గాంధీ సంయుక్త ఆధ్వర్యంలో 12 రోజులు పాటు, వివిధ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ అధ్యక్షులు రిక్కీగూటం, డాక్టర్ సుధానంద పేర్కొన్నారు. దీనిలో భాగంగా శనివారంపిఠాపురం మండలం జములపాల్లి గ్రామంలో గల కల్యాణ మండపం ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా రిక్కీ గూటం మాట్లాడుతూ సోమవారం నాడు కొవ్వాడ,నర్సీపట్నంలో పాటు పలు ప్రాంతాలలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్లో ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి,పలు రకాల వ్యాధులు, చికిత్స అంశాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ సుధా నంద ,డాక్టర్ భావన ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా సిరి డెంటల్ క్లినిక్ దృష్టి కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో దంతా, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రీనా ప్రిన్సీ , సి.ఎమ్. సి. పిఠాపురం కంటి విభాగం వైద్య సిబ్బంది., మహాత్మా గాంధీ డాక్టర్లు,సిబ్బంది, పి. శ్రీను బాబు,క్యాంపు కోకో–ఆర్డినేటర్ స్వాతి ,డా. జెస్ (సిఫిజియోథెరపి) , డా. ఝాన్సీ,జోయల్ రాజు,దారా బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం హయాంలో దోపిడీ పాలన

### మిల్లులో ధాన్యం చేరిన 48 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు

### కొల్లు రవీంద్ర ను పరామర్శించిన మంత్రి పార్థసారథి



**మచిలీపట్నం డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**ధాన్యం సేకరణ సక్రమంగా జరగడంలేదని, రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధర్నా పూర్తిగా విఫలమైందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం ఆయన మచిలీపట్నంలో మాట్లాడుతూ ప్రజల సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పనుల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ధర్నాలని కాలయాపన చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో పాలన మొత్తం దోపిడీమయం చేసి రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని, అప్పుడు ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ఇప్పుడు రైతులకు అన్యాయం జరిగిపోతుందని ధర్నాలు చేపట్టటం విడ్డూరంగా ఉందన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గత ప్రభుత్వం హయాంలో విధంగా కాకుండా మిల్లులకు ధాన్యం చేరిన 48 గంటల్లోనే వారి ఖాతాలకు నగదు జమ చేస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం రేషన్ బియ్యాన్ని దోచుకుని పత్తా లేకుండా పారిపోయారని, ఆనేక మంది ఆ పార్టీ కి చెందిన నాయకులు అవనీతి, అరాచకాలకు అంతే లేకుండా పోయిందిని,అలాంటివారు కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించటం విడ్డూరంగా ఉందని మంత్రి దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ ఆరు నెలలు గత పాలకులు చేసిన తప్పిదాలను సరిదిద్దుకుంటూ ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నామని మంత్రి శ్రీ పార్ధ సారధి తెలిపేరు.గత ప్రభుత్వంలోని తప్పు జరిగిందని,ఇప్పటికీ పార్టీ నాయకత్వంలో మార్పు రానందున,ఆ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీ కి రాజీనామా చేసి బయటకు వస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తామని మంత్రి తెలిపారు.

**మంత్రి రవీంద్ర కుటుంబానికి పరామర్శ** రాష్ట్ర గనులు శాఖ మంత్రి కొల్లు.రవీంద్ర కుటుంబ సభ్యులను మంత్రి శ్రీ పార్ధ సారధి పరామర్శించారు. ఇటీవల ఆయన సోదరుడు వెంకట రమణ మరణించారు. వెంకట రమణ చిత్ర పటానికి పూల మాల వేసి మంత్రి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆర్.కృష్ణ యాదవ్,ఇతర నాయకులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో గెలుపొందిన వారిని అభినందించిన చిలకం



**ధర్మవరం:డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం మండలం రేగాటిపల్లి గ్రామ చెరువుకు జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ప్రెసిడెంట్ గా తిమ్మరెడ్డిగారి కొండారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా అప్పిరెడ్డిగారి సాంబశివరెడ్డి ఎన్నికయ్యారు. టీసీ సభ్యులుగా అప్పరాచెరువు పుల్లారెడ్డి, పిక్కిలి మల్లన్న, తుమ్మల కొండారెడ్డి, పిల్లికి చెన్నమ్మ ఎన్నికయ్యారు. వారిని జనసేన రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అభినందించారు.

## 24 ఎల్ కాలువకు అధ్యక్షులుగా ఉడతా హజరత్తయ్య ఎన్నిక

**చేజర్ల డిసెంబరు 14 (వార్తాప్రభ)** వ్యవసాయ నీటి సంఘానికి శనివారం ఎన్నికలు జరగగా అందులో గొల్లపల్లి 24 కాలువకు ఏకగ్రీవంగా నీటి సంఘం నాయకులను ఎన్నుకోవడం జరిగింది. 24 కెనాల్ అధ్యక్షులు ఉడత హాజరత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి పెద్దలు ఆనం రామనారాయణ రెడ్డి మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సహకారంతో సోమశిల 24 ఎల్ గొల్లపల్లి కాలువకు 12 టీసీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో అందులో అధ్యక్షులుగా ఉడత హాజరత్తయ్య అను నన్ను మరియు ఉపాధ్యక్షులుగా గంగారపు రమణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఉడతా హజరత్తయ్య మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు.



## చేజర్ల పెద్ద చెరువు అధ్యక్షులుగా ఆరవ గోపిరెడ్డి



**చేజర్ల డిసెంబరు 14 (వార్తాప్రభ)** సాగు నీటి సంఘాల ఎన్నికలలో భాగంగా జిల్లా టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచలరెడ్డి చేజర్ల మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి ఆధ్వర్యంలో సోమశిల దక్షిణ కాలువకు 12 టీసీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అందులో అధ్యక్షులుగా రావి ప్రసాద్ రెడ్డి ఉపాధ్యక్షులుగా పఠాన్ సుల్తాన్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. అలాగే చేజర్ల పెద్ద చెరువుకు 6 టీసీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అధ్యక్షులుగా అరవ గోపి రెడ్డి ఉపాధ్యక్షులుగా ఉడతా పెంచలయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావటం జరిగింది.

## ఏకగ్రీవంగా నీటి సంఘాల ఎన్నికలు



**కోడూరు,డిసెంబర్14( వార్త ప్రభ) :**కోడూరు మండలంలో నీటి సంఘాల ఎన్నికల ఏకగ్రీవంగా జరిగాయి. కోడూరు మండలంలో 8 నీటి సంఘాలు ఉండగా నాలుగురు జనసేన, నాలుగురు టీడీపీ అభ్యర్ధులు నామినేషన్ దాఖలు చేశారు. శనివారం స్థానిక ఎంపీయూపి పాఠశాలల నందు నీటి సంఘం అధ్యక్షునిగా, మోదుమూడి బచ్చు రగునాధ్ ప్రసాద్, వి కొత్తపాలెంరేపల్లే రవీంద్రరావు, విశ్వనాథపల్లి ముప్పిరి శెట్టి నాగమల్లేశ్వరరావు, సాలింపాలెం బడే భావనారాయణ, కోడూరు 1 బొలిశెట్టి వెంకటేష్, కోడూరు 2, గంజాల సుందర్రావు, రామకృష్ణాపురం దేవన బోయిన వెంకటేశ్వరరావు,ఉల్లిపాలెం ఇజ్జినేని శివాజీ,నాగాయలంక డిసి పరిధిలోని మందపాకల అప్పికట్ల రవీంద్ర నామినేషన్ దాఖలు చేశారు.

## చిత్తశుద్ధితో పనిచేస్తాం - చల్లా విజయ భాస్కర్



**కలువాయి డిసెంబర్ 12 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి కలువాయి చెరువు నీటి సంఘం అధ్యక్షులుగా చల్లా విజయ భాస్కర్ రెడ్డి ఉపద్యక్షులుగా వింజం మల్లికార్జున నాయుడు ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ తమ పదవిలో చిత్తశుద్ధితో పనిచేస్తామని తమకు ఈ బాద్యతలు అప్పగించినందుకు వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కు ధన్యవాదలు తెలిపారు.

## ప్రజలకు ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయండి

**అనంతపురండిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** అనంతపురం జిల్లా వ్యాప్తంగా గల ప్రజలకు ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఆర్. చందు నాయక్ సూపరింటెండెంట్ ను శనివారం కోరారు.

## వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో న్యూట్రిషనల్ ఫుడ్ ఫెస్ట్



**జగ్గయ్యపేట డిసెంబర్ 14 (వార్తప్రభ)**పట్టణం లోని వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో శనివారం సెకండ్ ఇయర్ బిఎస్సి నర్సింగ్ స్టూడెంట్స్ న్యూట్రిషనల్ ఫుడ్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఏ ఆకుకూరలు కూరగాయలు డ్రై ఫ్రూట్స్ వంటి ఆహార పదార్థాల్లో ప్రోటీన్స్ విటమిన్స్ కార్బోహైడ్రేట్స్ అండ్ ఎంజైమ్స్ వంటి పోషక విలువలు ఏ విధంగా ఉంటాయి అనేది ప్రదర్శించారు. భారతదేశంలో పోషకాహార లోపం వల్ల 60 శాతం పేద ప్రజలు వివిధ రకాల వ్యాధులకు లోన్ అవుతున్నారు కావున వారికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి అని అవగాహన కల్పించడం కొరకు వాగ్దేవి నర్సింగ్ కళాశాల విద్యార్థులు వివిధ రకాల పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. జూనియర్ విద్యార్థినిలకు ఈ పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ సరిత ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ డైరెక్టర్ కె ఎస్ ఆర్ నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీ ఈశ్వరి, ప్రవీణ, గ్రీష్మ పాల్గొన్నారు

## చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

**రెడ్డిగూడెం డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండలంలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చెదురు మొదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు తాసిల్దారు సుశీల దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 180 టీసీలు ఉండగా ఎన్నికలు వాటిలో 48 మేజర్ ఇరిగేషన్, 132 మైనర్ ఇరిగేషన్లని వీటిలో రంగాపురం లో గల రావులచెరువు ట్యాంకు ఎన్నిక వాయిదా పడగా, జంట కుంటల చెరువు కు ఆరు టీసీలు ఎన్నికలు జరిగాయని, అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు జరగలేదని, వీటిని కలెక్టర్ ఆదేశాల మేరకు ఏం చేయాలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## అల్లు అర్జున్ అరెస్ట్ లో "రాజ్య"ధర్మం



**హైదరాబాద్, డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**అల్లు అర్జున్ అరెస్ట్ – రిమాండ్ పరిణామాల్లో "రాజ్య ధర్మం" కనబడుతున్నది. ఈ పరిణామాల వల్ల ప్రభుత్వ అధికారం, దాన్ని ప్రభావితం చెయ్యగల రాజకీయ నిర్ణయాలకు మించిన "రాజ్యం" ఒకటి వున్నదన్న సోషల్ పాఠం మళ్ళీ గుర్తుకొస్తోంది. రాజ్యం అంటే ఒక భౌగోళిక, సామాజిక, రాజకీయ, అధికారిక వ్యవస్థలు కలగలిసిన ఏకైక శక్తి. ఇది ఒక భావన దీనికి స్పష్టమైన రూపం లేదు. అన్ని వ్యవస్థలూ సమతూకంతో పని చేసినపుడు "రాజ్యం" ఉనికి, పరిపూర్ణత ప్రజల అనుభవంలోకి వస్తుంది. ప్రజల జీవన హక్కు, స్వేచ్ఛ, సమానత్వం వంటి మౌలిక హక్కులను కాపాడటం. రక్షణ, న్యాయం అందించడంలో తటస్థంగా వ్యవహరించడం. ప్రజల ఆరోగ్యం, విద్య, వృద్ధి వంటి రంగాల్లో సేవలు అందించడం. సామాజిక న్యాయం కల్పించడం. పరిపాలన పారదర్శకంగా, ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు స్పష్టంగా ఉండటం. అవినీతి రహిత పాలన. శాంతి భద్రతలు అంతర్గతం శాంతిని కాపాడటం సమానత్వం మరియు సామరస్యం అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించడం వర్గీయ వివక్ష లేకుండా సమన్వయాన్ని పెంపొందించడం.మొదలైనవన్నీ "రాజ్య" ధర్మాలు. అల్లు అర్జున్ తో సహా సినిమా రంగం జీవనశైలి– ప్రజల జీవనశైలికి భిన్నంగా వుంటుంది. ఆడంబరం, వైభవం, అపారమైన డబ్బు ఖర్చు, ఒక విధమైన లెక్కలేనితనం, వంటి సెలెబ్రిటీ జీవనశైలి ప్రజలపై నానారకాల ప్రభావాలూ చూపిస్తుంది. ఈ ప్రభావం ఇది మానవ సంబంధాల మీద కూడా గట్టిగానే వుంటుంది. దేశవ్యాప్తంగా సినిమా సెలబ్రిటీల ధోరణి "నేనింతే" అన్నట్టు వుంటుంది. ఇదేమీ నేరం కాదు. (మితిమీరిన లిక్కర్ వల్ల) పేవ్ మెంట్ మీద నిద్రిస్తున్న వారిని కారుతో తొక్కేసిన సంఘటన నేరమే! (చట్టంతెలియక) జింకను కాల్చి చంపినా నేరమే! అల్లు అర్జున్ అలాంటి నేరం చేయలేదు. అయితే ఆయన ధర్మబద్ధంగా వ్యవహరించలేదు. తనవల్ల జరిగిన తొక్కిసలాట గురించి తెలుసు. అందులో ఒక మనిషి మరణించాక కూడా ( ఆవిషయం తనకు తెలియదంటే అది ఆయన చుట్టూ వుండే రక్షక భటుల అసమర్థతే అవుతుంది. అందుకు బాధ్యత ఆయనదే) అల్లు అర్జున్ చివరిదాకా సినిమా చూడటం మానవీయ మర్యాదకు భంగకరమే! ఒకరోజంతా కనీసం విచారాన్ని కూడా వ్యక్తపరచకపవడం లెక్కలేనితనమే అవుతుంది. ఇవేమీ నేరాలు కాదు. సరిగ్గా ఇక్కడే "రాజ్యం" జోక్యం చేసుకుంది. పద్ధతి ప్రకారం అరెస్టు రిమాండు జరిగిపోయాయి. జైలు వేళలకు కోర్టు ఉత్తర్వులు అందలేదు కాబట్టి రాత్రంతా అర్జున్ కు జైలు తప్పలేదు. "చట్టం తనపని తాను చేసుకుపోతుంది" అనే మాట వెటకారపు సినిమా డైలాగుల వల్ల మనకు పలచబడిపోయింది. ఈ కేసులో అల్లు అర్జున్ కు మహా అయితే మందలింపు తప్ప ఏ శిక్షా వుండకపోవచ్చు! లెక్కలేనితనాన్ని జవాబుదారీ తనాన్ని చక్కదిద్దడానికి "రాజ్యం" జోక్యం వల్లే ఈ అరెస్టు జరిగిందని భావిస్తున్నాను. ఇది సెలబ్రెటీలందరికీ సంఘం పట్ల బాధ్యతను గుర్తు చేసే "రాజ్యం" హెచ్చరికగా కూడా భావించాలి. భావనామాత్రమైన "రాజ్యం" ఉనికిని చూపించగలిగిన తెలంగాణ ముఖ్యమంత్రి అభినందనీయులు

## పల్లెపాలెం గ్రామాలను పల్లవ పాలెం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి.

### ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి డిసెంబర్ 14 (వార్తా ప్రభ)**ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును తెలుగుదేశం రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు కలిశారు. ఉమ్మడి శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు ఉన్న అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ఏదైనా ఒక కార్పొరేషన్ చైర్మన్ గా నియమిస్తారని మరియు అగ్నికుల క్షత్రియుల గ్రామాలను,ప్రస్తుతం పిలుస్తున్న పల్లె పాలెం గ్రామాలను పల్లవపాలెం గ్రామాలుగా, రాష్ట్రవ్యాప్తంగా జీవో ద్వారా మార్చాలని కోరారు. గత 30 సంవత్సరాలగా తెలుగుదేశం పార్టీలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా పనిచేస్తున్న నాకు తమరు గుర్తించి,నన్ను అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో డైరెక్టర్ గా నియమించినందుకు మీకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లానుండి నెల్లూరు జిల్లా వరకు రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది అగ్నికుల క్షత్రియులు సామాజిక వర్గం కలరు వీరిలో ఎక్కువ శాతం మంది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీ మద్దతుదారులుగా ఉండి ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం కొరకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో అగ్నికుల క్షత్రియుల సామాజిక వర్గానికి ఏదైనా ఒక కార్పొరేషన్ చైర్మన్ గా నియమిస్తారని మరియు అగ్నికుల క్షత్రియులు నివసిస్తున్న గ్రామాల పేర్లు పల్లె పాలాలుగా పిలుస్తున్నారు. పల్లెపాలెం గ్రామాల పేర్లు తొలగించి రాష్ట్రవ్యాప్తంగా మా అగ్నికుల క్షత్రియ ఆరాధ దైవమైన పల్లవుని పేరుగా పల్లవ పాలెం అని జీవో ద్వారా మార్పు చేస్తారని తద్వారా రాష్ట్రంలోని 40 లక్షల అగ్నికుల క్షత్రియులు సంతోషిస్తారని తెలియజేస్తున్నాను.

## "విద్యార్థులకు మెస్ చార్జ్ పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుంది" -ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు: డిసెంబర్ 14 వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్గురుకుల విద్యార్థులకు మెస్ ఛార్జ్ పెంచిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కుతుందని స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బీసీ గురుకుల లో మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో ని మంగమ్మ గూడెం గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్యే మందుల సామేలు సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ఎంతమంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకొని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు చదువుకునే తరగతి గదులను, వంట గదులను , కూరగాయలను, పప్పు దినుసులను ఇతర సామాగ్రి ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పెంచిన మెనూడైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ..గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పాలనలో పదేళ్లుగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు మెస్ ఛార్జ్ పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నా సొంతం మండలంలోని ఉన్న గురుకుల పాఠశాలను రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉండే విధంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి విజినా చౌదరి , ఎంపీడీవో శంకరయ్య, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంఈఓ సబిత , ఎంపీ ఓ ప్రేమలత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, నిమ్మనగోటి జోజి , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి,బాలెంల సాగర్,చిత్తలూరు సోమయ్య, బాలెంల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట మున్సిపల్ వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేస్తాం

- వాకింగ్ ట్రాక్ చుట్టూ పచ్చదనాన్ని పెంపొందిస్తాం
- శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట డిసెంబర్ 14 (వార్తప్రభ)**పట్టణంలోని ఊర చెరువు బుద్ధ విహార్ వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నట్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. ఇటీవల చెరువులో నీటిలో విపరీతంగా పెరిగిన తూటు కాడ ను తొలగించడం జరిగిందని తొలగించిన తూటుకాడను వాకింగ్ ట్రాకపై పడవేయటంతో వాటిని తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఊర చెరువు వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేయడంతోపాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వాకింగ్ ట్రాక్ కు రెండువైపులా ఆహ్లాదకరంగా పచ్చదనాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మున్సిపల్ వాకింగ్ ట్రాక్ ను దశలవారీగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.అలానే వచ్చిన వాకర్స్ కి కూర్చోవడానికి వీలుగా బెంచీలు , ఓపెన్ జిమ్, మినీ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రీ నరసింహారావు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు,కర్ల జోజి, తమ్మిశెట్టి నరసింహారావు, సతీష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొండా.... శ్యామల వారి వివాహ మహోత్సవ వేడుక



**గుంటూరు, డిసెంబరు 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**నంబూరు గ్రామవాసి శ్రీ కొండా సాంబిరెడ్డి – శ్రీమతి లత దంపతుల కనిష్ట పుత్రిక యుగ కీర్తి (ఏం.పి.డి.ఓ.).... పొమ్మకల్లు గ్రామ వాస్తవ్యులు శ్రీ శ్యామల సత్యనారాయణ రెడ్డి – శ్రీమతి రత్నకుమారి దంపతుల ఏకైక పుత్రుడు చి. మహేష్ రెడ్డిల వివాహం శనివారం రాత్రి పొన్నకల్లు పిజిఆర్ కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. పలు రంగానికి చెందిన ప్రముఖులు, బంధుమిత్రులు, రైతు సోదరులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సౌత్ ఇండియా పవర్ లిఫ్టర్ విజేత సురేష్ ను అభినందించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట డిసెంబర్ 14 (వార్తప్రభ)**ఇటీవలే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలలో జగ్గయ్యపేట పట్టణం 22 వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్ 93 కేజీల విభాగంలో ఎక్విప్డ్ ప్రథమ స్థానం గోల్డ్ మెడల్ ను, అన్ ఎక్విప్డ్ లో తృతీయ స్థానంలో బ్రౌన్జ్ మెడల్ ను సాధించాడు. ఈ సందర్భంగా ఈరోజు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య సురేష్ ను అభినందించి మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కి, అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ దొడ్డ దినేష్, ఐ జిమ్ కోచ్ కొండ కు సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు,గడ్డం రాంబాబు,తునికిపాటి శివ, తన్నీరు గోపీనాథ్, గంజనబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆ బ్యూటీ సీనియర్లకు మరో ఆప్షన్!



టాలీవుడ్ సీనియర్ హీరోలకు హీరోయిన్లు సెట్ అవ్వడం అన్నది ఎంత కష్టంగా ఉందో తెలిసిందే. చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, బాలయ్యలకు హీరోయిన్లు? ఎంపిక చేయడం దర్శకులకు చాలా కష్టం మారంది. వారి ఇమేజ్ ని మ్యాచ్ చేసే భామ అంత ఈజీగా మార్కెట్ లో దొరకడం లేదు. దీంతో నటించిన హీరోయిన్లనే మళ్లీ మళ్లీ తీసుకోవాల్సి వస్తోంది. ఆ కారణంగా ప్రేక్షకుడికి ఫ్రెష్ ఫీల్ రావడం లేదు. ఒకే ఫ్రేమ్ లో ఒకే ఫేసులు చూసి అభిమానులకు సైతం బోర్ కొడుతుంది. సీనియర్ భామలంటే? త్రిష, నయనతార, కాజల్ అగర్వాల్, తమన్నా, శ్రియ ఇలా వీళ్లు తప్ప మరొకరు కనిపించడం లేదు. అయితే 'సంక్రాంతికి వస్తున్నాం' లో విక్టరీ వెంకటేష్ కి భార్య పాత్రలో ఐశ్వర్య రాజేష్ ని అనిల్ రావిపూడి ఎంపిక చేయడం కాస్త ఫ్రెష్ ఫీల్ ని అందిస్తుంది. ఇకపై ఈ భామ పైన చెప్పిన నలుగురు ఐదుగురు సీనియర్ భామలకు రీప్లేస్ మెంట్ గా చెప్పొచ్చు. చిరంజీవి, బాలయ్య, వెంకీ, నాగ్ లతో వాళ్లంతా కూడా నటించిన వారే. కానీ ఐశ్వర్య రాజేష్ మాత్రం వెంకీతో తప్ప ఇంకే వరితోనూ నటించలేదు. ఈ భామ చిరంజీవి, నాగార్జున, బాలయ్య ఇమేజ్ లకు పర్ఫెక్ట్ గా సూట్ అవుతుంది. ఆ హీరోలతో ఐశ్వర్య రాజేష్ వయసు వ్యత్యాసం ఉన్నా? సెట్ అవుతుంది. వెంకటేష్ –ఐశ్వర్య రాజేష్ ల ను ఆన్ స్క్రీన్ రొమాన్స్..ఆఫ్ ది స్క్రీన్ పెర్ఫార్మెన్స్ చూసిన తర్వాత ఆ సంగతి అర్దమవుతుంది. ఐశ్వర్య రాజేష్ కి అవకాశాలు ఇవ్వాల్సిన అవసరం కూడా ఉంది. ఈ అమ్మడు తెలుగు నుంచి తమిళ్ లో సక్సెస్ అయిన నటి. అక్కడ చాలా సినిమాలు చేసింది. కెరీర్ ఆరంభంలో ఇక్కడ అవకాశాలు రాకపోవడంతో కోలీవుడ్ లోనూ సినిమాలు చేసింది. నటిగా ప్రూవ్ చేసుకుని టాలీవుడ్ కి వచ్చింది. ఇకనైనా ఐశ్వర్యకు మంచి అవకాశాలు వస్తాయేమో చూడాలి.

## రష్మిక.. మరొక్కటి పడితే రెమ్యునరేషన్ ఆ లెవెల్లోనే..



పాన్ ఇండియా హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల భామ రష్మిక మందన. 'పుష్ప' సినిమా తర్వాత రష్మిక క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. 'యానిమల్' మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ చిత్రం 900 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంది. దీని తర్వాత తాజాగా వచ్చిన 'పుష్ప 2' సినిమా ఏకంగా ఆరు రోజుల్లోనే 1000 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. ఈ సినిమా లాంగ్ రన్ లో 1500 కోట్ల వరకు వసూలు చేస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో రష్మిక లక్కీ చార్మ్ గా మారిపోయింది. ఓ వైపు తన అందంతో అందరిని ఆకట్టుకుంటూనే మరో వైపు నటనతో కూడా ప్రేక్షకులని ఫిదా చేస్తోంది. అందుకే రష్మికకి సాలీడ్ క్రేజ్ వచ్చేసింది. ఆమె రెమ్యునరేషన్ కూడా అమాంతం పెంచేసింది. అయిన కూడా స్టార్ హీరోల ఫస్ట్ ఛాయస్ గా ఈ బ్యూటీ ఉంది. ఇదిలా ఉంటే రష్మిక మరోసారి రణబీర్ కపూర్ తో 'యానిమల్ పార్క్' మూవీలో స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. 'యానిమల్' కి సీక్వెల్ గా తెరకెక్కనున్న సినిమా కావడంతో 'యానిమల్ పార్క్' పైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మొదటి సినిమాకి మించిన క్యారెక్టర్ తో ఈ సీక్వెల్ ఉండబోతోందనే హింట్ ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఇచ్చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రష్మిక మందన ఈ 'యానిమల్ పార్క్' గురించి చూచాయగా కొన్ని హిట్స్ ఇచ్చింది. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఈ సీక్వెల్ స్టోరీ వన్ లైన్ ఆర్డర్ చెప్పారని తెలిపింది. ఈ సీక్వెల్ మొదటి సినిమా కంటే మరింత అడ్వాన్స్ వెర్షన్ గా ఉంటుందని రష్మిక చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో రణబీర్ కపూర్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని రష్మిక చెప్పింది. ఇక ఈ మూవీ 2000 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకోవడం గ్యారెంటీ అని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా ద్వారా రష్మిక కచ్చితంగా అరుదైన ఫీట్ ని అందుకునే ఛాన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం స్టార్ హీరోలు వెయ్యి కోట్లు, 1500 కోట్లు, 2 వేల కోట్లు అంటూ టార్గెట్స్ పెట్టుకోగా రష్మిక సైతం అలాంటి సినిమాలలో భాగం అవుతుండడం విశేషం. ఇక అమ్మడు ఆ రేంజ్ ఫలితాలు అందుకోగలిగితే రెమ్యునరేషన్ లెక్క 10 కోట్లను దాటించే అవకాశం ఉంటుంది.

# ఇంధన పొదుపుతో భావితరాలకు భరోసా..

● పర్యావరణ పరిరక్షణకూ గొప్ప మేలు ● ప్రతిఒక్కరూ పునరుత్పాదక ఇంధనం దిశగా అడుగేయాలి ● ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**విజయవాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇంధన పొదుపు చర్యలు పాటిస్తూ భావితరాలకు భరోసా కల్పించాల్సిన అవసరముందని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. రాష్ట్ర ఇంధన శాఖ – ఇంధన పరిరక్షణ మిషన్ (ఎస్ఈసీఎం), జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల (డిసెంబర్ 14 – 20) ప్రత్యేక ర్యాలీని విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంధన పొదుపుపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మన భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేలా ఇంధన వనరులను బాధ్యతతో వినియోగించుకోవాలన్నారు. సంప్రదాయ శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగంతో కలిగే అనర్థాలను సరైన విధంగా అర్థం చేసుకొని పర్యావరణానికి తద్వారా మన ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా మళ్లాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను నెం.1గా నిలపాలన్నారు. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ పథకంపై క్షేత్రస్థాయిలో ప్రణాళిక ప్రకారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘ మహిళలకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఇంధనాన్ని ఆదాచేసే గృహోపకరణాలను వినియోగించాలని.. 5 స్టార్ రేటెడ్ ఉపకరణాలు, ఎల్ఈడీ బల్బులు వాడటం వల్ల కరెంటు బిల్లు చాలా తగ్గడమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సమయంలో ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమాలతో పాటు వర్క్‌షాప్‌లు, వెబినార్లు, విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఏపీసీపీడీసీఎల్ సీజీఎం ( ఓ అండ్ ఎం) పొంతశివరావు.. విద్యుత్ పొదుపు చర్యలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో కలిగే ప్రయోజనాలు, ఉజ్వలీర్ కార్యక్రమం పరిధిలో విద్యుత్‌ను ఆదాచేసే ఉపకరణాల వినియోగం తదితరాలను వివరించారు. అదేవిధంగా ఎనర్జీ ఆడిట్ జీఎం విజయకృష్ణ.. పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర విద్యుత్, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ల గురించి వివరించారు. మన దైనందిన జీవితంలో ఇంధన సంరక్షణ చర్యలను పాటించి, రేపటి తరాలకు ఆదర్శంగా నిలవాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ.మురళీమోహన్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీల విజేతకు కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి బహుమతులు అందించారు. ఇంధన పొదుపు, పీఎం సూర్యఘర్‌పై కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్నవారితో ఇంధన పరిరక్షణ-సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## గౌడ కార్పొరేషన్ గురుమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం విజయవాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర మద్యం శాఖలలో వెనకబడిన గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. వీరంకి గురుమూర్తి పలుమార్లు ఉమ్మడి కృష్ణాజిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా పార్టీ బలోపేతం కృషి చేశారని ఆమె తెలిపారు.రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన వీరంకి గురుమూర్తికి ఈ సందర్భంగా సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

# గీత వృత్తిని మరింత ప్రోత్సహిస్తాం

వీరంకి వెంకట గురుమూర్తి, చైర్మన్, ఏపీ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్

**విజయవాడ, డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** గౌడ కుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందిస్తామని ఏపీ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు.. బెంజిసర్కిల్ లో ఉన్న కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోషియేషన్ హాల్ లో ఏపీ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా వీరంకి వెంకట గురుమూర్తి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బీసీ కులాల చేతి వృత్తులకు పునర్ వైభవం తీసుకువస్తామని గతంలో ఎన్నడూ లేనివిధంగా గీత వృత్తిని మరింత ప్రోత్సహిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన గౌడ్ కుల కార్పొరేషన్ చైర్మన్ పదవి ద్వారా రాష్ట్రంలోని బీసీలకు సేవ చేసే అదృష్టంగా భావిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు ఒక్క ఏడాదిలోనే రూ. 39,000 కోట్ల బడ్జెట్ కేటాయించారన్నారు. గౌడ కులాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా కేరళలో ఉన్న నీరా ఉప ఉత్పత్తులను అక్కడ ఏవిధంగా ప్రోత్సహిస్తున్నారో ఏపీలో కూడా ఉప ఉత్పత్తులను ప్రోత్స హిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమైన ప్రతి ఇంట్లో పారిశ్రామికవేత్తలను తయారు చేసినట్లే గౌడ కులాల్లో కూడా పరిశ్రమలు పెట్టుకునేలా ప్రోత్సాహం అందిస్తామన్నారు. గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ తాను నమ్ముకున్న వారికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటూ వారి పక్షాన నిలబడుతుందన్నారు. ఈ పదవి రావడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. నాకు 25 సంవత్సరాలుగా



గురుమూర్తి వ్యక్తి గతంగా తెలుసునన్నారు. బీసీలకు అండగా ముఖ్యమంత్రి అనేక పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం గౌడ కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసారన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గత 5 ఏళ్లలో ఎన్నోపోరాటాలు చేశారని దాని ఫలితమే ఈ పదవి అని కొనియాడారు. బీసీ కులాలందరికీ అందుబాటులో ఉంటూ వారి ఐక్యత కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బడుగు వర్గాల కోసం పాటుపడితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ తెచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు ఎంతో మంది బీసీలు ప్రముఖ స్థానంలో ఉండటానికి కారకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని తెలిపారు. చైర్మన్ గా గురుమూర్తికి సముచిత స్థానం లభించిందన్నారు. గతంలో బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. బీసీ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల్లో బీసీ కులగణన చేసుకునే విధంగా రాష్ట్రాలకు స్వేచ్ఛ నిచ్చారన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, అంగర రామ్మోహన్, శాసనసభ్యులు వర్ల కుమార రాజా, గద్దె రామ్మోహన్, వెనిగండ్ల రాము, నక్కా ఆనంద బాబు, బోడే ప్రసాద్, గౌతు శిరీష, కాగిత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, నిమ్మకాయల చినరాజప్ప, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కొనకళ్ల నారాయణ, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రావి వెంకటేశ్వరరావు, లంక దినకర్.. మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు టి.డి. జనార్ధన్, స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, నాయకులు నాగుల్ మీరా, గొట్టిపాటి రామకృష్ణ తదితరలు పాల్గొన్నారు. తొలుగ ఏపీ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా వీరంకి వెంకట గురుమూర్తి చేత సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. తనూజ రాణి ప్రమాణ స్వీకారం చేయించారు..

## జనసేన జెండా దిమ్మకు శంకుస్థాపన చేసిన జనసేనాని



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లో జన సేన పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని జన సేన పార్టీ సీనియర్ నాయకులు మీసాల అర్జునరావు అన్నారు. శనివారం బాపులపాడు మండలం పెరికీడు వంతెన గ్రామం లోని గాంధీ విగ్రహం వద్ద జన సేన పార్టీ జెండా దిమ్మ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సేన పట్ల , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్ల ప్రజల్లో రోజు రోజు కు ఆదరణ పెరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను జన సేన వైపు ఆలోచనలు కలుగ జేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన వీర మహిళలు శింగవరపు సూర్యావతి, బండారు లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు



**విస్సన్నపేట,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని చైతన్య ఆర్థో హాస్పిటల్ మరియు ఆస్టర్ రమేష్ హాస్పటల్ వారి సహాయ సహకారాలతో 310 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె శ్వాసకోసే మెదడు ఎముకలు మరియు కీళ్లు క్లినికల్ కార్డియాలజిస్ట్ జనరల్ మెడిసిన్ మెదడు సంబంధిత వైద్య సేవలు ఈసీజీ వంటి పలు రకాల పరీక్షలు తదితర సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ రమేష్ హాస్పటల్ వైద్య సిబ్బంది డాక్టర్ టి రామ్ మనోహర్ డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ షేక్ ఎండి సాదిక్ డాక్టర్ పి బి ప్రశాంత్ బాబు డాక్టర్ శ్రీ గీత చైతన్య ఆర్థో ఆస్పటల్ డాక్టర్ నెక్కలపు కృష్ణ చైతన్య తదితరులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ వైద్య సేవలందించారు.

## శానిటేషన్ వర్కర్స్ జీతాలను చెల్లించండి

● నందిగామ సిఐటియు నాయకులు




**నందిగామ, డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** పాఠశాలలో మరుగుదొడ్లను శుభ్రం చేస్తూ విద్యార్థులకు అనారోగ్య భారీ నుండి కాపాడుతున్న స్కూల్ శానిటేషన్ సిబ్బంది పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బెల్లంకొండ లక్ష్మీ అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి కే గోపాల్, శానిటేషన్ వర్కర్స్ బెల్లంకొండ లక్ష్మి, వరలక్ష్మి,సుశీల, లక్ష్మి,ప్రేమ జ్యోతి,రాణి,సువార్త, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు నీటి సంఘం అధ్యక్షులు గా బోజెడ్ల శిరీష

● ఉపాధ్యక్షులుగా బాదినేని సీతారామరాజు






**జి.కొండూరు,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** జి.కొండూరు పుల్లి వాగు సప్లైయ్ ఛానల్ వాటర్ యూజర్ అసోసి యేషన్-23 కు అధ్యక్షులుగా ఆత్కూరు గ్రామానికి చెందిన బోజెడ్ల శిరీష ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా జి. కొండూరు గ్రామ శివారు కొత్తూరు గ్రామానికి చెందిన బాదినేని సీతారామ రాజు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు తెలిపారు.ప్రాదేశిక సభ్యులుగా కోసూరి శ్రీహరి, షేక్ బాబు, కాటంనేని పాపారావు, బొర్రా శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు.

**రైతులకు నిస్వార్థంగా సేవలు అందిస్తా: శిరీష**

స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్ఫూర్తితో రైతులకు సేవలు అందిస్తానని, సాగునీరు సకాలంలో సరఫరా చేసేందుకు కృషి చేస్తానని శిరీష అన్నారు.నీటిసంఘం నూతన పాలక వర్గాన్ని టీడీపీ నాయకులు పజ్జూరు రవికుమార్,వుయ్యూరు నరసింహారా వు,ఈమని మురళీ కృష్ణ,పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి), పటాపంచల నరసింహారావు, బెజవాడ గణపతి రావు తదితరులు అభినందించారు.

## లక్ష్య -2కె25 పోస్టర్ ఆవిష్కరణ







**మైలవరం,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 25 జనవరి 2025 న జరగబోయే జాతీయస్థాయి సాంకేతిక మరియు సాంస్కృతిక ఫెస్ట్ కి సంబంధించిన పోస్టర్ ను కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు.ఈ జాతీయ స్థాయి ఫెస్ట్ లో వివిధ రాష్ట్రాలు మరియు జిల్లాల నుంచి కళాశాల విద్యార్థులు వారి ప్రతిభను వివిధ రంగాలలో ప్రదర్శిస్తారు.మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.5 లక్షలకు పైగా నగదు బహుమతులు అందజేయ నున్నారు.ఈ సందర్భంగా ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్న అధ్యాపకులను విద్యార్థు లను కళాశాల యాజమాన్యం జయప్రకాశ్ రెడ్డి మరియు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఈ ఫెస్ట్ కన్వీనర్లు లోవరాజు మరియు ఆదిశేష రెడ్డి పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు వైస్ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి డీన్స్ ,హెచ్ ఒ డి లు , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనినారు.

## మండల తాసిల్దార్ కు ఘన సన్మానం



**విస్సన్నపేట,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలం కేంద్రంలో పుట్రేల రోడ్డులో ఎన్ఎస్ పి కార్యాలయం ఎదుట నూతనంగా ప్రారంభించిన సాయి నిర్మల టైల్స్ అండ్ శానిటరీ షోరూమ్ కు మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి ముఖ్య అతిథిగా పాల్గొని భక్తితో పూజలు నిర్వహించారు. తిరువూరు, జంగారెడ్డిగూడెం, సత్తుపల్లి, పిడుగురాళ్ల, తదితర ప్రాంతాలతో సుదీర్ఘకాలంగా ప్రజలకు మెచ్చిన నచ్చిన డిజైన్లతో మేలు రకం టైల్స్ మరియు బ్రాండెడ్ శానిటరీ యూనిట్లను సరసమైన ధరలకు అందిస్తున్నామని విసన్నపేట ఐదవ షో రూమ్ అని స్థానిక షో రూమ్ అధినేత భాను తెలియజేశారు. మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి ని పట్టు శాలువాతో పూలదండలతో అతిథుల సమక్షంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు జువ్వ అప్పారావు కంభంపాటి బద్రీనాథ్, శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్దన రావు, మాజీ వార్డ్ మెంబర్ నాంచారయ్య, రియల్ ఎస్టేట్ అధినేతలు కృష్ణారెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘం అధ్యక్షుల ఎన్నికల్లో టిడిపి జనసేన అభ్యర్థుల హవా





**కృత్తివెన్ను, డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** మండలంలో నీటి సంఘాల సెగ్మెంట్లు ఎనిమిది ఉండగా ఏడు సెగ్మెంట్లకు అధ్యక్షులను ఎన్నుకొనగా128వ సెగ్మెంట్ పెందుర్రు పంచాయతీకి ఎన్నికలు వాయిదా పడ్డాయి. మండలంలో జరిగిన నీటి సంఘం ఎన్నికలలో పోటీ లేకుండానే దాదాపు ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకొన్నారు. 127వ సెగ్మెంట్ చిన్నపాండ్రాక కు అధ్యక్షులుగా టిడిపి అభ్యర్థి పడవల రామకృష్ణ 129 సెగ్మెంట్ మునిపెడకు జనసేన పార్టీ అభ్యర్థిని తోట విజయలక్ష్మి 130 సెగ్మెంట్ నీలి పూడి పంచాయితీకి జనసేన పార్టీ అభ్యర్థి పాశం మనోజ్ కుమార్ 131వ సెగ్మెంట్ కోమాళ్ళ పూడికి టిడిపి అభ్యర్థి కూనసాని శ్రీనివాసరావు 132వ సెగ్మెంట్ కృత్తివెన్నుకు టిడిపి అభ్యర్థి నెక్కంటి విజయభాస్కరరావు 133వ సెగ్మెంట్ గరిశపూడికి టిడిపి అభ్యర్థి బొర్రా ఏడుకొండలు 134వ సెగ్మెంట్ చందాల కు జనసేన పార్టీ అభ్యర్థి యాళ్ల రాజన్ బాబు 135వ సెగ్మెంట్ లక్ష్మీపురం కు టిడిపి అభ్యర్థి బొడ్డు ఏసుబాబు మొదలైన వారంతా ఆయా సెగ్మెంట్లకు నీటి సంఘం అధ్యక్షులుగా నియమింపబడ్డారు. ఎన్నికలలో అధ్యక్షులుగా మరియు ఉపాధ్యక్షులుగా నియమింపబడిన అభ్యర్థులందరినీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు మరియు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య మరియు కూటమి నాయకులు అభినందించారు.

## సి పి ఎం 26వ జిల్లా మహా సభలు జయప్రదం చేయండి



**ఆగిరిపల్లి,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** డిసెంబర్ 13,14,15 తేదీలలో బుట్టాయి గూడెంలో జరిగే సిపిఎం 26వ జిల్లా మాహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆగిరిపల్లి మండలం మరియు నూజివీడు మండలం నుండి మాహా సభకు బయలుదేరిన సిపిఎం ప్రజా ప్రతినిధులు.. చాకిరీ శివ నాగరాజు, ముత్యాల నరేష్, ఎం.స్టాలిన్, ఈర్ల రాంబాబు మరియు కె. సమీయేలు, గుఱ్ఱం ప్రసాద్,వై సిమాన్ లు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి నూజివీడు మండల కన్వీనర్ బోసు గారు సిపిఎం జెండా ఊపి ప్రారంభించారు ఆగిరిపల్లి మండల కన్వీనర్ చాకిరీ శివ నాగరాజు గారు ముత్యాల నరేష్ గారు మాహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ ముందుకు సాగారు..

## సాగునీటి ఎన్నికలలో ఎన్డీఏ విజయభేరి

**విస్సన్నపేట,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో కుందపాలెం చెరువు పరిధిలో ఉన్న ఆరు వార్డులకు సంబంధించి ఏకగ్రీవంగా ఓటింగ్ జరిగినట్లు 188 ఎలక్షన్ ఆఫీసర్ ఎంపీడీవో చిన్న రాట్నాలు మీడియాకు తెలిపారు. అనంతరం ఎన్డీఏ భాగస్వామ్య సభ్యుడు ఎన్ సూరిబాబు మాట్లాడుతూ ఇది అందరి విజయమని ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి చేసిన సేవలు తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని) ఆశీస్సులు ఈ గెలుపుకు కారణం అన్నారు. టిడిపి జనసేన బిజెపి సంయుక్త కూటమి గెలుపు అని చెప్పారు. ఇదే విధంగా రాబోయే ఎన్నికలలో కూడా విజయాలు మనవేనన్నారు.





## 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ




**నందిగామ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక గాంధీ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రెడ్ షర్టు వాలంటీర్స్ జన సేవాదళ్ శిక్షణ శిబిరం ఐదు రోజులుగా జరుగుతున్న నేపథ్యంలో శనివారం ముగింపు సభ నిర్వహించారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చుండూరు సుబ్బారావు స్వాగత ఉపన్యాసంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సిపిఐ రాష్ట్ర నాయకులు రామకృష్ణ,కేంద్ర కమిటీ సభ్యురాలు అక్కినేని వనజ,ఎన్టీఆర్ జిల్లా నాయకులు దోనెపూడి శంకర్ తదితరులు హాజరయ్యారు.

# సీఎం చంద్రబాబు స్ఫూర్తితో.. గుడివాడలో క్రీడలకు, క్రీడాకారులకు ప్రోత్సాహం : ఎమ్మెల్యే రాము

- ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న.. 44వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..
- అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా క్రీడాభివృద్ధికి చర్యలు.. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి..





**గుడివాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు స్ఫూర్తితో గుడివాడలో క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్సహించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ 44వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్లో ఎమ్మెల్యే రాము శనివారం పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర స్థాయి మీట్లో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే రాము పరిచయం చేసుకున్నారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా క్రీడలను కూడా దోపిడికి వాడుకోవడంతో రాష్ట్రంలో క్రీడల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ కోటాను పెంచుతూ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఎంతో మంచి నిర్ణయమని కొనియాడారు. ప్రధానంగా గ్రామస్థాయి నుండి మౌలికవసతులు కల్పిస్తూ క్రీడలను ప్రోత్సహించేలా సీఎం చంద్రబాబు అనేక చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియజేశారు. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నెలకొల్పిన స్టేడియంలో.. ఆయన ఆశయాలకు అనుగుణంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, క్రీడల అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ప్రధానంగా స్టేడియంలో శిక్షణ పొందిన అనేకమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడమే కాకుండా పతకాలు గెలుచుకొని గుడివాడ ఖ్యాతిని పెంచారని యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనంతరం పలు ఈవెంట్లలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఎమ్మెల్యే రాము పతకాలతో అభినందించారు. క్రీడలపై ఎమ్మెల్యే రాము చేసిన కామెంట్లపై పలు జిల్లాల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్లో ఆంధ్రప్రదేశ్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎం.వి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మీట్ ఆర్గనైజర్స్ అప్పలస్వామి, చౌదరి, ఇంటర్నేషనల్ ఖోఖో రిఫరీ మడకా ప్రసాద్ మరియు వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జాతీయ లోక్ అదాలత్ - గుడివాడ..





**గుడివాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాసంస్థ వారీ ఉత్తర్వుల ప్రకారం శనివారం స్థానిక కోర్టు కాంపౌండ్ నందు జాతీయ లోక్ అదాలత్ ఛైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం మూడు (3) బెంచిలను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి బెంచి : శ్రీ జి. సుబ్రహ్మణ్యం, పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, రెండవ బెంచి : శ్రీ యస్. వాసుదేవ్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) , మూడవ బెంచి : శ్రీమతి పి. గాయత్రి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ మొత్తం కేసుల వివరాలు.. : 1. సివిల్ కేసులు 13 , 2. క్రిమినల్ కేసులు 1438, 3. ఎక్సైజ్ కేసులు 109, 4. ఇతరాలు 3, ఇప్పిచ్చిన నష్టపరిహారం అమౌంట్ మొత్తం : రూ. 2,20,23,057.00, ఈ లోక్ అదాలత్‌కు సహకరించిన బ్యాంకు అధికారులకు, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఇన్సురెన్సు కంపెనీల వారికీ, పోలీస్ అధికారులకు, న్యాయవాదులకు, కక్షిదాదరులకు ప్రతి ఒక్కరికి ఛైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి.సుబ్రహ్మణ్యం గారు తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లోక్ అదాలత్ లో 45 కేసుల పరిష్కారం



**కంచికచర్ల,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ కి సంబంధించి 45 కేసులకు జరిమానాలు విధించి కేసులు కొట్టి వేయడం జరిగిందని ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ సీ ఐ అశ్రపున్నిసా బేగం తెలిపారు. ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన అలాగే గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న 45 కేసులు నందిగామ కోర్టులో ఈరోజు జరిగిన లోక్ అదాలత్ లో హాజరు పరచగా జరిమానా విధించి కొట్టివేయటం జరిగిందని వివరించారు. 45 కేసులకు గాను 243550 రూపాయల నగదు జరిమానా ప్రభుత్వానికి చెల్లించడం జరిగిందని తెలిపారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదన చేసిన అనంతరమే అద్దెకు ఇవ్వడం జరిగింది

- మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్



**నూజివీడు,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** నూజివీడులో కేంద్రీయ విద్యాలయం కోసం నిర్మించిన భవనాలను ఇతర కార్యాలయానికి అధికం ఇవ్వడం పట్ల మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు విమర్శలు చేసిన నేపథ్యంలో నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు తదితరులు తీవ్రంగా ఖండించారు. కేంద్రీయ విద్యాలయం భవనాలు ఖాళీగా ఉండడంతో, వాటిని ప్రభుత్వ కార్యాలయానికి అద్దెకు ఇచ్చేందుకు, మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదన చేసిన అనంతరమే అద్దెకు ఇవ్వడం జరిగిందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ అన్నారు. ప్రతాప్ అప్పారావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి మున్సిపల్ అధికారులకు కేంద్రీయ విద్యాలయం భవనాలు ఖాళీగా ఉన్నాయని, నిబంధనల ప్రకారం అద్దెకు ఇవ్వాలని లేఖ రాయడం జరిగిందన్నారు. ఈ విషయంపై నవంబర్ 27వ తేదీన కౌన్సిల్ సమావేశంలో చర్చ జరిగిందన్నారు. కేంద్రీయ విద్యాలయం గత రెండు సంవత్సరాల నుండి వస్తుందని చెప్పడమే గాని, ఇప్పటివరకు దాని ప్రస్తావన లేకపోవడంతో భవనాలు నిరుపయోగంగా ఉన్నాయని దుర్గ ప్రసాద్ అన్నారు. నిరుపయోగంగా ఉన్న భవనాలను అద్దెకు ఇవ్వడానికి అధికువచ్చిన వారితో ఒప్పంద పత్రం రాసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అనుమతులు వస్తే, తరగతులు ప్రారంభించే సమయానికి వాటిని ఖాళీ చేయడానికి అద్దెకు తీసుకున్న వారు సమ్మతంగా ఉన్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించిన మాజీ శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు గత రెండున్నర సంవత్సరాలుగా ఎందుకు అనుమతులు తీసుకురాలేదని ప్రశ్నించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చొరవతో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు వచ్చినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయాన్ని అద్దెకు ఇచ్చే ప్రతిపాదన కూడా ప్రస్తుతం విరమించుకున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో అభివృద్ధి, నూజివీడు అభివృద్ధికి ఏం చేశారని దుర్గాప్రసాద్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి గతంలో నూజివీడు పర్యటనకు వచ్చినప్పుడు నూజివీడుకు ఔటర్ రింగ్ రోడ్డు, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని, ఇప్పటివరకు వాటిని ఎందుకు తీసుకురాలేకపోయారని ప్రతాప్ అప్పారావును ప్రశ్నించారు. అదేవిధంగా నూజివీడులో క్రీడల అభివృద్ధికి 2017లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి పనులు ప్రారంభిస్తే, సగం పైగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండోర్ స్టేడియం పనులు ఎందుకు పూర్తి చేయలేదన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పేదలకు గృహాలు ఇవ్వడానికి 80% పనులు పూర్తి అయ్యాయని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు ఎందుకు అందించలేకపోయారని ప్రశ్నించారు. వైసిపి పాలనలో నూజివీడులో కుంటుపడిన అభివృద్ధి పనులను మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో రహదారులు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్, ఇతర టిడిపి నాయకులు తెలిపారు. ఇకనైనా నూజివీడులో జరుగుతున్న అభివృద్ధిపై బురదజల్లే కార్యక్రమాన్ని వైసిపి నేతలు మానుకోవాలని హితవు పలికారు.

# అన్నీ ఏకగ్రీవమే..!

**మైలవరం,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** మండల పరిధిలో జరిగిన వాటర్ యూజర్ అసోసియేషన్ (WUA) ఎలక్షన్ కు సంబంధించి అధ్యక్ష ఉపాధ్యక్షులు,ప్రాదేశిక సభ్యులు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు తహశీల్దార్జి బాలకృష్ణా రెడ్డి శనివారం తెలిపారు. మైలవరం మండలంలో 13 మైనర్ ఇరిగేషన్, 6 మేజర్ ఇరిగేషన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# తటివర్రు నీటిసంఘం ఎన్నికలు ఏకగ్రీవం..

**గుడివాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం తటివర్రు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. అధ్యక్షులుగా నీలపాల శేషుబాబు (సీపూడి), ఉపాధ్యక్షులుగా కుందేటి సత్యనారాయణ (బొమ్ములూరు) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను గుడివాడ రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు వాసే మురళీ మరియు మండల టిడిపి నాయకులు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు నేతల ప్రయోజనాలకు నీటి సంఘాల నేతలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రామనపుడి సాగునీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగియగా.. అధ్యక్షులుగా చలసాని శ్రీధర్ (కలవపూడి) ఉప అధ్యక్షులు గా బుర్రల సుబ్బారావు (బొమ్ములూరు) లను ఎన్నుకున్నారు. వారినీ సంఘ సభ్యులను మండల అధ్యక్షులు వాసే మురళీకృష్ణ మరియు మండల నాయకులు అభినందించారు.

# శరత్ కు మదర్ తెరిసా అవార్డ్ అందజేస్తున్న స్టేట్ ప్రెసిడెంట్ కె వి రావు



**గిద్దలూరు,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** మాస్టర్ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదరణ వెల్ఫేర్ సొసైటీ సహకారం తో శరత్ బాబు గారికి మదర్ తెరిసా సేవా పురస్కారం ను నేషనల్ ఎన్ జీ ఓ క్లబ్ స్టేట్ ప్రెసిడెంట్ కోడూరి వెంకటేశ్వర రావు అందించి అభినందించారు..కోడూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ దివ్య హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ శరత్ పేదలకు అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డ్ అందజేయడం జరిగింది అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి శరత్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు పేదలకు ఉపయోగ పడుతున్నాయి. దాతల సహకారంతో తను చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పౌరుల నిర్మాణ సంస్థ అధ్యక్షులు రెడ్డి మల్లా రెడ్డి,139 బి సి కులాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య, వాసవి క్లబ్ సభ్యులు సూరే నాగేశ్వరావు, పెరికె జయరావు చేతులు మీదుగా శరత్ ను ఘనంగా సన్మానించి,మెమంటో, ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమం లో బి ప్రభాకర్, పి. గోపాల కృష్ణయ్య, లోక్కు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

- సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**నందిగామ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక పాత బైపాస్ గ్యాస్ కంపెనీ వద్ద మరియు మండల పరిధిలోని మాగల్లు గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో సంఘస్తులు క్రైస్తవులు సోదరీ సోదరీమణులు దైవ సేవకులు మరియు కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వ విప్,శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గా శాసనసభ్యురాలుగా ఈ వేడుకలలో పాల్గొనడం సంతోషదాయమని అన్నారు. బంగారు భవనంలో జన్మించాల్సిన మహోన్నతుడు పశువుల తొట్టిలో జన్మించి తనను తాను తగ్గించుకుని క్రీస్తు రూపంలో లోకానికి ప్రేమ, దయ,సేవ లను బోధించి వాటిని అనుసరించు వాడే నిజమైన క్రైస్తవుడనీ పిలుపునిచ్చిన మహోన్నతమైన ఏసుక్రీస్తు జన్మించిన నెల అని సౌమ్య కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో అన్ని భాషలు మాట్లాడేవారు అన్ని కులాలు మతాలు జాతుల వారు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని అందరికీ ఈ సందర్భంగా సౌమ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించుకున్న ఖమ్మం జిల్లా జడ్జి దంపతులు..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని శనివారం తెలంగాణ లోని ఖమ్మం జిల్లా జిల్లా జడ్జి జి.రాజగోపాల్ వారి దంపతులు మరియు మధిర ఎడియం కార్తీక్ రెడ్డి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం తరుపున ఆశీర్వచనం శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందించడం జరిగింది.

# పిడిఎఫ్ అభ్యర్థికే.ఎస్.లక్ష్మణరావుని గెలిపించండి.

- సి.ఐ.టీ.యు. జిల్లా కార్యదర్శి. కమల..



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** మండలకేంద్రం అయిన పెనుగంచిప్రోలు సిపి యం కార్యాలయం లో శనివారం సిఐటియు సమావేశం,టి.సత్యవతి అధ్యక్షతన,జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి, ఎ.కమల మాట్లాడుతూ, 2025 మార్చిలో కృష్ణా - గుంటూరు ఉమ్మడి జిల్లాల, శాసనమండలి గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికలు జరగబో తున్నాయని,ఆ ఎన్నికలలో కె.ఎస్ లక్ష్మణరావు తిరిగి పోటీ చేయబోతున్నారని ఆమె తెలియజేశారు. పి డి ఫ్ ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు ని, ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక, ప్రజా సంఘాలన్నీ బలపరుస్తున్నాయి అని అన్నారు. 2007 నుండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పిడిఎఫ్ లో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, స్కీంవర్కర్లైన, అంగన్వాడీలు, ఆశ మధ్యాహ్నం భోజనం పథకాలలో పనిచేసే వారి సమస్యలతో పాటు, కార్మిక వర్గం ఉద్యోగ వర్గం, , విద్యార్థులు, యువజనులు, వివిధ సామాజిక వర్గాల సమస్యలు ఏవి ఉన్నప్పటికీ, శాసనమండలిలో లేవనెత్తుతూ, బయట జరిగే ఉద్యమాలకు మద్దతు ఇస్తూ పనిచేస్తున్నారని ఆమె అన్నారు.. ఈ కృషిని కొనసాగించడానికి, ఉద్యోగ కార్మికుల సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, ఆమె కోరారు. పెనుగంచిప్రోలు మండలంలో,ఏ మ్మెల్సీ ఓట్ల చేర్పింపు ప్రక్రియకు, తోడ్పాటు, సహకారం అందించినటువంటి నాయకులకు, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అభ్యర్థులను గెలిపించుకుంటే, చట్ట సభల్లో కార్మికుల ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యల మీద గొంతెత్తి నిలదీయడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ,సమస్యల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగ ఉంటుందని అన్నారు. లక్ష్మణరావు గెలుపుకు,అందరి మద్దతుతో పాటు, పూర్తి సహాయ సహకారాలు తోడ్పాటు అందిస్తూ, ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరూ కూడా కూడా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో పెనుగంచిప్రోలు సిఐటియు మండల కార్యదర్శి, దారా నాగేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, పి సుజాత మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు రాణి, వరలక్ష్మి, స్కూల్ స్లీపర్ యూనియన్ నాయకులు శ్రావణి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బత్తుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిశ్యత్తు ఉండేల నిర్ణయించుకునేందుకు చక్కటి అవకాశం




**నూజివీడు,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** విద్యార్థులు తమ ఉన్నత విద్యను పూర్తి చేసుకొని ఉద్యోగాలకై పోరాటం సాగించే నేపథ్యంలో చక్కటి ప్రణాళికతో, ప్రశ్నించే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, జీవిత పథంలో అత్యున్నత స్థానంలో విద్యార్థుల భవిశ్యత్తు ఉండేల నిర్ణయించుకునేందుకు చక్కటి అవకాశం ఉందని బొండడ ఇంజ నీరింగ్ లిమిటెడ్. అధినేత Dr. బొండడ రాఘవేంద్రరావు అన్నారు. స్టూడెంట్ మిత్ర కార్యక్రమంలో భాగంగా బొండడ ఇంజ నీరింగ్ లిమిటెడ్. అధినేత Dr.బొండడ రాఘవేంద్రరావు శనివారం నూజివీడు ఆర్జీయూకేటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, లీడర్ షిప్, ఎంటర్ప్రెన్యూర్ క్వాలిటీసిని ఆయన జీవితంలో జరిగిన సందర్భాలను ఉదాహరణలతో వివరించారు. ప్రస్తుత కాలంలో అత్యధికంగా ఏర్పాటు అవుతున్న రినేవబుల్ ఎనర్జీ, టెలికమ్యూనికేషన్, సోలార్ పవర్ వినియోగం, నిర్మాణరంగాలలో జరిగే అభివృద్ధిని తమ భారతదేశానికి అతివేగంగా, నాణ్యతతో అందింపచేస్తామని, ఆత్మనిర్భర భారత దేశంలో వారు చేసే కార్యక్రమలు ఎంతో కీలకం అని విద్యార్థులకు ఉపదేశించారు. భవిష్యత్తు నిర్ణయానికి ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు ఏ విధంగా శ్రమించాలో చక్కగా మార్గదర్శకం చేశారు. విద్యుర్థులు ముందు చూపుతో మెలిగి, సమయాన్ని సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తుకు బంగారు బాట వెసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటి డైరెక్టర్ DV.S. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ B లక్ష్మణ రావు, డీన్ ఆఫ్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ P శ్యామ్, DSWA స్టూడెంట్ మిత్ర ఫ్యాకల్టీ కన్వీనర్ Dr. D.V. నాగార్జున దేవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారిని సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు పార్కింగ్ , తోపుడు బళ్ళు వ్యాపారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన..



**తిరువూరు,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** ఇటీవల కాలంలో మెయిన్ రోడ్ చీరాల సెంటర్ నందు మార్కెట్ రోడ్డుకి ఇరువైపులా అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్న వాహనదారులకు మరియు తోపుడుబండ్లు వ్యాపారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించి మైనర్లకు టూవీలర్లు ఇవ్వకూడదని వాహనదారులు తప్పనిసరిగా వ్యాలీబుల్ రికార్డ్స్ కలిగి ఉండాలని వివరించిన సెక్టార్ వన్ ఎస్ఐ కేవీజీవీ సత్యనారాయణ, సెక్టార్ 2 ఎస్ ఐ వి. వెంకట్రావు..



గుడివాడ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావుకి గుడివాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి మెంబెర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ గుడివాడ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, మరియు టౌన్ కమిటీ సభ్యులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

–గుడివాడ,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :

# నేతజీ నగర్ కాలనీలో జోషి రాఘవేంద్ర శర్మ నేతృత్వంలో ఘనంగా శ్రీ దత్త జయంతి మహోత్సవాలు

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,డిసెంబర్ 14 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో శ్రీ సాయి బృందావన్ క్షేత్రంలో జోషి రాఘవేంద్ర శర్మ నేతృత్వంలో శిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్త జయంతి మహోత్సవ సందర్భంగా గురువులని పూజించడం గురువుల విగ్రహాలని స్థాపన మరియు హారతి తీర్థ ప్రసాదము అన్న ప్రసాదము అందించిడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, శ్రీ దత్త జయంతి పండుగను ఘనంగా జరుపుకోవడం, గురువులను పూజించడం జరిగింది. సమాజంలో అందరూ కూడా గురువులను పూజించాలి తల్లిదండ్రులను పూజించాలి పెద్దలను గౌరవించాలి సమాజంలో సమాజమే దేవాలయం ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధ మర్యాదలతో జీవించాలి. అందరూ ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాయుడు, ఆశయ్య గౌడ్, గణేష్ బాబు, నారాయణ, మరియు కాలనీలో పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188